

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు – ఆదివారం 20-11-88 సంపుటం : 75 సంచిక : 230 పేజీలు : 64 + అనుబంధం 24 పేజీలు – వెల : రు. 1.25 పైసలు

మొలకెత్తిన మగసిరితో అంతరించిన అడతనం

మంచు పర్వత బోయల్లో ఎప్పటి నుండి కిందకు జారే క్రీడ ఒకటి ఉంది. అది చాలామట్టుకు వినోద క్రీడ అయినా దానికి పోటీలు, అవార్డులు ఉన్నాయి.

1966 ప్రపంచ మహిళా డాంపియన్ షిప్ బంగారు పతకాన్ని ఎరికాస్కినెగ్గర్ మొదటి స్థానంలో వచ్చి గెలుచుకొంది. ఈమె ఆస్ట్రియా దేశపు క్రీడాకారిణి..

రన్నర్స్ అప్‌లో ఫ్రాన్స్ దేశానికి చెందిన మేరీ గెయి జెన్కిల్ వచ్చింది.

ఇంతలో కొంత మనిగి పోయే వార్త వెలువడింది.

బంగారు పతకాన్ని గెల్చుకొన్న స్కినెగర్ అదది కాదు మొగాడని, ఈ విషయాన్ని స్కినెగర్ తన అత్యుత్తమలో బయట పెట్టాడు.

గత సోమవారమందు ఆస్ట్రియా టి. వి. కార్యక్రమంలో స్కినెగర్ తన ...నాడు పతకాన్ని రెండో స్థానంలో వచ్చిన ఫ్రాంచి యువతి గెయిలస్కిల్‌కి ఇచ్చి వేస్తున్న దృశ్యాన్ని చూపాడు.

వియత్నామయా అంతర్జాతీ స్కీ స్కైయింగ్‌సమాఖ్యకు వాళ్లద్దరు ఈవిషయం తెలియపర్చలేదు. వారు తెలియపర్చక పోయినాగెయిలస్కిల్‌కి ఇవ్వకత తప్పదని సమాఖ్య అధికార ప్రతినిధి అంగీకరించాడు.

అసలు కథకి వస్తాం. 1968 టరింగ్‌స్కిలో స్కైనెగర్‌కి వైద్య పరీక్ష జరిగింది. అప్పటికి అతని వయస్సు 20. తను అదదాన్ని కానని మొగవాడినని తెలిసింది.

ఉమ్మిలో మగ జాతి హార్మోన్లు ఉన్నట్లు డాక్టర్లు కనిపెట్టాడు. ఇది కాదని శస్త్రచికిత్స చేశాడు. పురుషా కటుల ప్రత్యక్షమయింది. బయట ఉండటానికి బదులుగా లోపల ఉండి పోయాయి. డాక్టర్లు నిష్ణాంత పోయారు. శస్త్ర చికిత్స విజయ వంతం అయింది.

16 ఏళ్ళప్పుడు 40 ఏళ్ళ... ధ్రువ్ విల్లతో సంసారం చేస్తున్నా...

ఎలిజబెత్ పుట్టిమా అని....

14 సంవత్సరాల క్రితం చేసిన మాదకద్రవ్యాల నేరం కారణంగా దేశం విడచి పోవలసిన పరిస్థితి ఏర్పడిన మైకేల్ విల్డింగ్ అనే నటునికి అమెరికాలో నివాసయోగ్యత కల్పిస్తూ ఒక బిల్‌పై శ్రీ రీగన్ సంతకంచేశాడు.

విల్డింగ్ ప్రముఖ నటి ఎలిజబెత్ టేలర్‌కు భర్త అయిన కారణంగానే తాను అతని యందు గౌరవముంది. ఈ బిల్ ప్రవేశపెట్టిన రిపబ్లికన్ సెనేటర్ డాన్‌ఫార్త్ తెలిపాడు. ఈ బిల్ కారణంగా ఎరికెల్ 34 సంవత్సరాల కొడుకైన మైకేల్ విల్డింగ్‌కు, అతని తండ్రికి (తండ్రి పేరు కూడా మైకేల్ విల్డింగ్) అక్కడ ఉండే అవకాశం లభిస్తుంది.



"హిందీ-రూసీ-చీనీ భాయి భాయి"

న్యూఢిల్లీ, నవంబర్ 19 :

నిరాయుధీకరణ, శాంతి, అభివృద్ధికి విశేష కృషి చేసిన వారికిచ్చే ఇందిరా గాంధీ అంతర్జాతీయ అవార్డును భారత అధ్యక్షులు శ్రీ నోవియట్‌నేత శ్రీ మీహాయిల్‌గోర్బచెవ్‌కు ప్రదానం చేశారు.

శనివారం మధ్యాహ్నం ఇక్కడ విజ్ఞాన భవన్‌లో వైభవంగా జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఈ అవార్డును శ్రీ గోర్బచెవ్‌కు బహూకరించారు.

జాతీయ అంతర్జాతీయ ప్రముఖుల సమక్షంలో రు 15 లక్షల విలువచేసే ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.

గ్రైజెట్‌లో చేసినస్మారకచిహ్నంపై ఇందిరాగాంధీ ప్రతిమ కూడా ఉన్నది.

దీనితోపాటు అంగ్లం, హిందీ, రష్యన్ భాషల్లో వ్రాసిన ఒక ప్రశంసా పత్రాన్ని కూడా బహూకరించారు.

అణ్వాయుధాలకు పోటి పడుతున్న ప్రపంచంలో నిరాయుధీకరణ, శాంతి సాధనకు శ్రీ గోర్బచెవ్ ఆచరణాత్మకమైన కృషి చేసినట్లు ఆ ప్రశంసా పత్రం పేర్కొన్నది.

భారత్–రష్యాల మధ్య సారూప్య భాయకంగా వస్తున్న మైత్రీ సంబంధాల పటిష్టతకుగాను న్యూఢిల్లీలోని భారత్–రష్యా సాంస్కృతిక మైత్రీ కేంద్రానికి బహుమతి మొత్తం రు15 లక్షలను విరాళంగా ఇస్తున్నట్లు సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ షెవర్డ్నాడ్జె ప్రకటించాడు.

సుచరితమైన సాధు స్వభావంతో మనగలిగిన వ్యవస్థ కోసం సోవియట్ నాయకుడు కృషి చేస్తున్నారని శ్రీ వెంకట్రామన్ అన్నాడు.

ఈసందర్భంగా శ్రీ వెంకట్రామన్ మాట్లాడుతూ, నిరాయుధీకరణకు శ్రీ గోర్బచెవ్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా శ్లాఘించాడు. ప్రపంచ దేశాల్లో శాంతిస్థాపనకు, మానవాళికి సురక్షితమైన భవిష్యత్తును ప్రసాదించడానికి అణ్వస్త్ర రహిత ప్రపంచస్థాపన దిశగా శ్రీ గోర్బచెవ్ ఎనలేని కృషి చేస్తున్నారని అయన అన్నారు.

ఈ అవార్డుకు న్యాయ నిర్ణేతల సంఘం అధ్యక్షుడిగా వ్యవహరించిన ఉపరాష్ట్రపతి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య సహకారానికి సోవియట్ నాయకుడు చారిత్రాత్మకమైన కృషి సలిపారని అన్నారు.

శ్రీ గోర్బచెవ్‌ను ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఈ సందర్భంగాసన్మానించారు. భారత దేశానికి నిజమైన మిత్రుడిగా, ఒక మహోన్నత రాజ్యానికి చెందిన ఒక మహోన్నత నాయకుడిగా ఉభయ దేశాల ప్రజలమధ్య స్నేహభావాన్ని పెంపొందించేసిన రాజనీతి దురంధరుడిగా శ్రీ గోర్బచెవ్‌ను ప్రధాని ప్రశంసించారు.

అవార్డును అందుకున్న తర్వాత ప్రసంగిస్తూ శ్రీ గోర్బచెవ్ అసియాలోనూ, ప్రపంచంలోనూ శాంతికి రష్యా–భారత్–చైనా మధ్య మరింత విశ్వాసం, సన్నిహిత సంబంధాలూ అవసరం అన్నాడు. భారత్–చైనా సంబంధాలు మెరుగుపడటం పట్ల హర్షం ప్రకటిస్తూ, రష్యా–చైనా సంబంధాలు కూడా అదేదిశలో సాగుతున్నాయన్నాడు. రష్యా–చైనా అధినాయక సమావేశం అట్టే దూరాన లేదన్నాడు.

ఇది చరిత్ర వూహించని దినం : ఎన్టీఆర్

తిరుపతి, నవంబర్ 19:

"ఇది చరిత్ర ఊహించని దినం, ఏ శాస్త్రజ్ఞుడు ఇది జరుగుతుందని రూపకల్పనఅవుతుందనిఅనుకోనిదినం" అని ముఖ్యమంత్రి శ్రీఎన్టీరామారావుశనివారం నాడు ఇక్కడికి 20 కి. మీదూరంలో వున్నగాలేరు–నగరికాలువపనులుస్థాపన చేస్తూ అన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన ఒక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలుగుదేశంపార్టీ ఉద్భవించి ఇప్పటి వరకు ఎన్నో కార్యక్రమాలను సాధించిందని అన్నారు. గాలేరు–నగరి కాలువ మొత్తంపొడవు 550 కి.మీ ఇప్పటి వరకు 135 కి.మీ సర్వే జరిగిందని, మిగిలినది, మరోఆరు నెలల్లో సర్వే చేయడం పూర్తి అవుతుందని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 600 కోట్లు ఇవ్వనున్నారని, 1995 లోపల పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి సదాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈపథకాన్ని బదాపట్ అవార్డు ప్రకారమే వాడు కొంటామని ఆయన తెలిపారు.

చిత్తూరు, కడప జిల్లాలలో మూడు లక్షల ఎకరాల భూమికి నీళ్ళివ్వనీరు, దారి పొడవున గల 20 పట్టణాలకు మంచినీటి సరఫరా చేయడానికి వీలౌతుందని, పని త్వరితగతిన పూర్తిచేయడంకోసం కడప,అనంతపల్లె, బద్వేలు, వెంకటగిరి, సత్యవీడులలో 5 డివిజన్లు నెలకొల్పడం జరిగిందని, కడపజిల్లా లో 1.30 లక్షల ఎకరాలు, చిత్తూరుజిల్లాలో 1.5 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 20 వేల ఎకరాలు ఈ కాల్వ క్రింద సాగులోకి రాగలవని శ్రీ రామారావు తెలియజేశారు.

35 ఏళ్లుగా ప్రజలకు ఏమీచేయక, దగాకోరు రాజకీయ నాయకులు ఎగిరిపడి కూడా ని ఏవిధంగా విలవరం చేశారో మీకు తెలుసునని ముఖ్యమంత్రి ప్రజల నుద్దేశించి అన్నారు.

ఇంత ప్రచారం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు తన ఆస్తుల వివరాలు ఎప్పుడు అవసరమని తాను చెబితే అప్పుడే ఆ వివరాలను బయటపెడ్తానని ముఖ్యమంత్రి అన్నారు. ఏలానా చేసిన ఆస్తి వివరాలు ప్రకటిస్తారా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ రామారావు సమాధానమివ్వలేదు.

పులిచింతల

విజయవాడ, నవంబర్ 19:

గుంటూరు జిల్లాలోని కృష్ణానదిపై పులిచింతల ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు శనివారం నాడు శంఖుస్థాపన చేశాడు. రు.180కోట్లతో నిర్మించే ఈబహుద్దేశ్య సాధకప్రాజెక్టు ద్వారా 12,05,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

నగరానికి తియంసిల సాహచర్యంగల ఈ ప్రాజెక్టువల్ల గుంటూరు కృష్ణా పట్టణాలజిల్లాలలో కరువు ప్రాంతాలకు నీరు అందుతుంది. దీంతో పాటు 60 మెగావాట్ల విద్యుదుత్పాదన కూడా జరుగుతుంది. పులిచింతల ప్రాజెక్టువల్ల రాయలసీమ కడపు ప్రాంతాలకు నీరు సరఫరా చేయడానికి అవకాశం ఏర్పడబోతోంది.

రాయలసీమ, కోస్తా, తెలంగాణా ప్రాంతాల వారి నీటి అవసరాలను తీర్చే పులిచింతల ప్రాజెక్టులో పాటు అక్కంపల్లి కారకంగాని ఉద్దేశించగల లతో మూడు రిజర్వాయర్ల నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశాడు.

చుక్కనీరు వృధాకారాదు

కడప, నవంబర్ 19 :

రాష్ట్రంలో ఎక్కడయినా చుక్క నీరు వృధా అవకుండా చేయాలి

(మిగతా 2 పేజీలో)

"ఇది కీర్తి కండూతికి మకుటాయమానం"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 19 :

కేంద్ర ఆమోదం లభించనప్పటికి రాష్ట్రప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలు ఆశించి కీర్తికండూతితో నిధిర ప్రాజెక్టులకు పునాదిరాళ్ళు వేస్తోందని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి విమర్శించారు.

పులిచింతల ప్రాజెక్టుకు నల్గొండ జిల్లావారు, గాలేరు–నగరికాలువకు రాయలసీమ ప్రాంతవాసులు ఆసుహనాలు వ్యక్తంచేస్తున్నారని ఆయన అంటూ, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతున్నామేమోనని రాష్ట్రప్రభుత్వం ఆలోచించుకోవాలన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వానికి కోట్లు సంపాదించుకోవడం ప్రధాన కార్యక్రమాలేకన్న పనిచేయాలనే ఉద్దేశ్యం ఏ కోశానాలేదని ఆయన విమర్శించారు.

పశ్చిమగోదావరిజిల్లాలో ఇటీవల పోలవరం ప్రమాదం జరగకుండా ప్రాంతాన్ని తాను సందర్శించినప్పుడు నాయకత్వ క్రితం ముఖ్యమంత్రి అక్కడ వంతెన నిర్మాణానికి వేసిన పునాదిరాయి ఇప్పటికీ పునాదిరాయిగానే మిగిలిఉందని శ్రీ రెడ్డి చెప్పాడు.

ఈ ప్రభుత్వం వివిధ ప్రాజెక్టులను కేంద్ర ఆమోదంలేకుండానూ, నిధులు లేకుండానూ వేస్తున్న పునాదిరాళ్ల సమాధిరాళ్ళుగానే మిగిలిపోతాయని ఆయన అన్నాడు.

పూర్వప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ లోని రాష్ట్ర హరిజన, వెనుకబడిన తరగతుల విభాగం శనివారం గాంధీ శ్రీజనార్దనరెడ్డి శ్రీమతిగాంధి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యాంజలి ఘటించాడు.

ఈ సందర్భంగా వెయ్యిమంది పేద ప్రజలకు చీరెలు, రోవతులను పంచిపెట్టారు.

శ్రీ రెడ్డి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎవరు ఎన్ని అసత్య ప్రచారాలుచేసినా పేదరిక నిర్మూలనకు, బడుగువర్గాల సముద్ధరణకు శ్రీమతి గాంధీచేసిన సేవలవల్ల పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా మిగిలిపోయిన శ్రీమతి గాంధీని దూరం చేయలేరన్నాడు.

ఇంతకు ముందు కార్పొరేషన్ అధ్యక్షుడు బాలకిషన్ తాతీయం అయిన చేయడం, బాంకులను జాతీయం చేయడం ద్వారా ఆమె పేద ప్రజల సంక్షేమానికి అవిరళ కృషిచేసి, దేశ సమైక్యతకు ప్రాణ త్యాగం చేసిన ఆమె ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని శ్రీ రెడ్డి జోహార్లు అర్పించారు.

శ్రీమతిగాంధీ విగ్రహాన్ని హైదరాబాదునగరంలో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించవలసిన పనేలేదని, అందరి హృదయాలలో ఆమె విగ్రహం ఎల్లప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. నగరంలో శ్రీమతి గాంధీ విగ్రహం

(మిగతా 6 వ పేజీలో)

బాట మార్చకపోతే పాట్లు తప్పవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 19:

తెలుగుదేశం ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను స్వయంగా చెప్పకపోతే ప్రజలలో ఏర్పడిన అసంతృప్తి జ్వాలలు కాంగ్రెస్‌పార్టీకి ప్రయోజనం చేకూర్చగలవని రాష్ట్ర జనతాపార్టీ హెచ్చరించింది.

జనతాపార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీఎన్.మాధవరావు, శ్రీ ఎం.నారాయణదాస్ శనివారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ద్విచక్ర మోటారు వాహనాల కార్యాలయాన్ని, నడ్డివీధి బియ్యం సరిగా పంపిణీ చేయక పోవడం వంటి దర్యాప్తు వల్ల తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలలో అసంతృప్తి పెల్లుబుకుతోందని పేర్కొన్నారు.

అట్టడుగు వర్గాలు వస్తున్నాయని ఒక ప్రక్క చెబుతూ మరో వైపు పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడిందనీ అందువల్ల పెంచిన పన్ను వసూళ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వం తలపెట్టిన వివిధ నీటిపారుదల ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలోని 3ప్రాంతాల ప్రజలలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయనీ, వీటికిలోబడు కాంగ్రెస్‌పార్టీవాడు స్వార్థ రాజకీయాలతో ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొడుతున్నారని వారు ఆరోపిస్తూ, ఈ విషయంలో అందరి అనుమానాలను నివృత్తి చేసేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కూడా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రజా వ్యతిరేక చర్యలను ముఖ్యమంత్రి ఉపసంహరించుకోకపోతే జనతా పార్టీ ఆందోళన చేయగలదని వారు హెచ్చరించారు.

ప్రముఖ సోషలిస్ట్ నాయకుడు ఆచార్య నరేంద్రదేవ జయంతి సందర్భంగా ఆయన చేసిన "జీవితం, లక్ష్యం" గూర్చి ఈనెల 21న హైదరాబాదులో చర్చాగోష్ఠి జరుపుతున్నామనీ, జనతా పార్టీ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారని వారు చెప్పారు.

జనతాదళ్

రాష్ట్ర జనతాపార్టీ జనతాదళ్‌గా మారిందనీ, జనతాదళ్ సదస్సు ఈనెల 21న హైదరాబాదులో జరుగుతుందని వారు చెప్పారు.

జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ వి.బాబూరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో శ్రీ చంద్రశేఖర్ ప్రారంభోపన్యాసం చేస్తారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీదామోదరంవెంకట్రాం తమ పేరుకి హాజరవడానికి అంగీకరించినట్లు పైనాయకులు చెప్పారు.

ఫ్రంట్‌కు పట్టం కట్టాల్సినబాధ్యత ప్రజలదే

(నిర్వాణ్య)
అక్కంపల్లి (నల్గొండ జిల్లా)
నవంబర్ 19 :

ప్రజా ద్రోహానికి పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీని తుదముట్టించటానికే జాతీయ ప్రతిపక్ష ఫ్రంటు అవతరించిందనీ, ఫ్రంటుకు పట్టం కట్టాల్సిన బాధ్యత ప్రజలందరి మీద వున్నదని ముఖ్యమంత్రి శ్రీ రామారావుచెప్పారు.

ప్రతిపక్షాల నడుమ ఐక్యత లేక పోరవంవల్లే ఇంత కాలం కాంగ్రెస్ అధికారం చెలాయిస్తూ వస్తున్నదనీ, ఇప్పుడు జాతీయ ప్రతిపక్షాల ఫ్రంటు ఏర్పడటం వల్ల భవిష్యత్తుపై కాంగ్రెస్‌కు అశలు సన్నగిల్లాయని శ్రీ ఎన్టీఆర్ వ్యాఖ్యానించారు.

శనివారం మధ్యాహ్నం సుమారు రు. 500 కోట్లతో నిర్మించనున్న అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ ఎన్టీఆర్ పైవిధంగా చెప్పారు.

జంటనగరాల ప్రజల అవసరాలు తీర్చడానికి తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కొందరు ఓర్వకలేకపోతున్నారని, విమర్శలు చేస్తున్నారనీ, అయినా వాటిని తాము కూడదుచేయకుండా పథకాలను అమలుచేస్తున్నామని ఆయన అన్నారు.

ప్రకృతి ప్రసాదించిన జలవనరులను సద్వినియోగం చేసుకోవాలని తాము ప్రయత్నిస్తుంటే కొన్ని శక్తులు రాజకీయపరమైన అడ్డంకులు సృష్టించటం లోచదనీయమని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు.

"తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం కొందరు నాయకులు కొందరికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. అలాటి తొత్తు రాజకీయాలను నిర్మూలించాలనే తెలుగుదేశం పార్టీ లక్ష్యం" అని శ్రీ ఎన్టీఆర్ పేర్కొన్నారు.

స్వాతంత్ర్యమొచ్చిన నలభైరెండేళ్ళకాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలలో, తమ ప్రభుత్వం అమలు పరచిన సంక్షేమ పథకాల్ని బేరీజుచేసి చూస్తే ఎవరివి మెరుగో తేలిగ్గా అర్థమవుతుందని ఆయన అన్నారు.

జంటనగరాల ప్రజల దప్పికను తీర్చడానికి సుమారు రు.5వందలకోట్లు వెచ్చించి నాగార్జునసాగర్ నుంచిఅక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని సరఫరా చేయటమే ఈ పథకంలోని ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు.

మూడు దశలుగా కొనసాగే ఈ పథక నిర్మాణానికి తొలుత రెండు వందల కోట్లు, ఆ తర్వాత 150 కోట్ల చొప్పున వెచ్చిస్తామని ఆయన వివరించారు.

ఈ పథకానికి భూమి సేకరణ అంటూ ఏమీ జరగదనీ, రోడ్డు ప్రక్కనుంచే పైపులైన్లను వేస్తారని శ్రీ ఎన్టీఆర్ తెలిపారు.

1990కి శ్రీశైలం ఎడమ కాల్వకు నీరు

1990 జూన్ నాటికి శ్రీశైలం ఎడమ కాల్వ ద్వారా నీరందజేస్తామని శ్రీ ఎన్టీఆర్ హామీ ఇచ్చారు!

"పుట్టిన ప్రతివాడికీ బ్రతికేహక్కు కావాలని నేనంటున్నా. అందుకే బ్రతికేందుకు కావాల్సిన తిండి, బట్టా, నీడ మా ప్రభుత్వం అందరికీకల్పిస్తోంద"ని అయనంటూ నల్గొండ జిల్లాలోని అభివృద్ధి పథకాలను వివరించారు.

రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించే వరకు తమపార్టీ నిద్రపోదని అయన

(మిగతా 2 వ పేజీలో)

ఇందిరకు పుష్పాంజలి

న్యూఢిల్లీ, నవంబర్ 19 :

భారత దివంగత ప్రధాని శ్రీమతి ఇందిర 71 వ జన్మదినాన్ని దేశమంతటా శనివారంనాడు జాతీయ సమైక్యతా దినంగా నిర్వహించారు.

సూర్యోదయానికి ముందే ప్రధాని శ్రీ రాజీవ్ ఢిల్లీలోని శక్తిస్థల్ వద్దకు భార్యాసమేతంగా వెళ్ళి శ్రీమతి ఇందిరకు పుష్పాంజలి సమర్పించారు. రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ కూడా శ్రీమతి ఇందిర సమాధివద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక గాయక బృందం మీరాభజనలను ఆలపించింది. ప్రధాని కొంతసేపు ఆకార్యక్రమంలో పాలుపంచుకొన్నారు. తరువాత దాదాపు రెండు దశాబ్దాల శ్రీమతి ఇందిర నివసించి దేశాన్ని నడిపించిన సఫ్దర్‌జంగ్ రోడ్‌లోని యింటిని రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని సందర్శించారు. అక్కడ శ్రీమతి ఇందిర యుక్తాక్షరుల్లకు బలై కూలిపోయిన చోట వారు పువ్వులు వుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రముఖగాయకుడు పండిట్ ప్రభాత్ నారాయణ్, శ్రీమతి రంగరాజన్ కలిసి భజనలను గానం చేశారు.

అనేక మంది కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, యితర ప్రముఖులు శక్తిస్థల్ వద్ద, శ్రీమతిఇందిరసమాధి వద్ద అమితశ్రద్ధాంజలి ఘటించారు.

నికింద్రాబాద్ వికెట్ బస్సుస్టేషన్ నుంచి సిద్దిపేట వెళుతున్న ఆర్టీసీబస్సు శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో నికింద్రాబాద్ క్లబ్ వద్ద కూలీల పేట ఎయిర్‌పోర్స్ వాహనాన్ని ఢీకొనడంలో మొత్తం అరుగురు వ్యక్తులు గాయపడ్డారు.

గాయపడిన ఆరుగురు వ్యక్తులలో ఎయిర్‌పోర్స్ వాహనంలోని ఒకరు బస్సులో ప్రయాణిస్తున్నవారు ఉన్నారు.

బస్సు డ్రైవర్ రామచంద్రారెడ్డిని కార్కాన పోలీసులు అరెస్టుచేసి కేసును దర్యాప్తు జరుపుతున్నారు.

చేనేత వస్త్రాల సేకరణకు ఉత్పత్తి కేంద్రాలు: డి.వి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 19:

ప్రకాశంజిల్లా చీరాల అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామాలలో చేనేత కార్మికులను ఆర్థికంగా ఆదుకోవడానికి, వారి చేనేత వస్త్రాలను సేకరించడానికి రాష్ట్ర జాతీయ పరిశ్రమాభివృద్ధిసంస్థ ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభిస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల మంత్రి డాక్టర్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు.

శనివారంనాడు ఆయన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చేనేత కార్మికులకు నూలు సరఫరాలను సబ్సిడీపై సరఫరా చేసే పథకానికి 9రూపాయలు, చీరకు 15రూపాయల చొప్పున చెల్లించి గ్యారంటీగా ఈ ఉత్పత్తి కేంద్రాలు నేరుగా చేనేత కార్మికుల నుంచి చేరకిస్తాయని అన్నారు.

ఈనెల 21వ తేదీ నుంచి ఈ ఉత్పత్తి కేంద్రాలు పనిచేస్తాయని, ఏ.ఆర్.డి.ఎ బాంకుల సహాయంతో చేనేత మగ్గాల సముదాయాన్ని కూడా నెలకొల్పుతున్నాయని ఒక్కొక్క కార్మికునికి ఒక షెడ్డు నిర్మించి ఒకమగ్గం ఇస్తామని అటువంటివి 500 మగ్గాలను ఈ సముదాయంలో ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు.

చీరాల అసెంబ్లీ నియోజక వర్గంలోని గ్రామాలలో దాదాపు 30 నుంచి 40 మంది చేనేత కార్మికులు ఉన్నారని వారు మగ్గాల ద్వారా ఉత్పత్తిచేసే లుంగీలు, చీరలు, బెడ్షీట్ లాంటి దేశాలకు మద్రాసుకు ఎగుమతి అయ్యాయని అయితే ఇటీవల ఈదేశాలలో సంభవించిన పరిణామాల వల్ల ఎగుమతి నిలిచిపోవడం ద్వారా దాదాపు ఒక కోటి 50 లక్షల రూపాయల విలువగల లుంగీలు నిల్వలు గోదాముకు పోయాయని. దీనితో వారిఆర్థిక పరిస్థితి అధ్వాన్నమై ఎన్నో ఇబ్బందులు గురి అవుతున్నారని ఇటీవల అడుగుడు వ్యక్తులు ఆకలి మంటలు తట్టుకోలేక పనిలోయారని వీధిలో ముగ్గురు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి వివరించారు.

తదనంతరం లఘు పరిశ్రమలు చేనేత వస్త్రాల మంత్రి శ్రీ కె. రామచంద్రరాజు, రాష్ట్ర చౌకి పరిశ్రమాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ మంటే పద్మనాభం, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చౌదరి చీరాల నియోజక వర్గంలో పలుగ్రామాలను సందర్శించి పరిస్థితిని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు.

ఈ గ్రామాలలో మిల్లు వస్త్రాలు అధికంగా మార్కెట్‌లోకి వెళ్ళడంవల్ల చేనేత వస్త్రాలకు అమ్మకాలు తగ్గిపోయాయని అందువల్ల చేనేత కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులకు గురి అయ్యారని ఆయన వివరించారు.

చీరాల ప్రాంతం చేనేత కార్మికులు ఉత్పత్తిచేసే లుంగీలను సబ్సిడీపై సరఫరాచేసే భోవతులలాగా సరఫరా విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా సేకరించే విధానాన్ని మిల్లు వస్త్రాలను అదుపు చేసే విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడిన ముగ్గురు చేనేత కార్మికుల కుటుంబాలకు తాను వ్యక్తిగతంగా రెండువేల రూపాయల చొప్పున ఆర్థికంగా సహాయాన్ని అందించానని 100కెజీల బియ్యాన్ని ప్రభుత్వపరంగా అందించడం జరిగిందని ఆయన తెలిపారు.

శ్రీలంక పోలింగ్ ప్రశాంతం

కొలంబో, నవంబర్ 19 :

శ్రీలంక తటస్థ ప్రాంతంలోని మూడు జిల్లాలలో ప్రాంతీయ మండలి 35 స్థానాలకు పోలింగ్ శనివారం నాడు జరిగింది.

ఉదయం నుంచి చెప్పి సమయంలో 60శాతం పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరివున్నారు.

ఆడితప్పితే ఆచరణ ఎక్కడుంటుంది?

(ఎం.వి.రత్నం)

హైదరాబాదు, నవంబర్ 19:

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక సంఘాలన్నిటినీ సమైక్యపరిచి కోర్కెలను సాధించాలన్నదే ప్రధానలక్ష్యమని ఉద్యోగుల కార్మికుల సమన్వయ సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. గురవయ్య స్పష్టంచేశాడు.

మేనెల 25వ తేదీన 15 సంఘాలతో ఏర్పడిన సమన్వయ సంఘంలో ప్రస్తుతం 60 సంఘాలు ఉన్నాయని సమన్వయ సంఘం పరిధిలోకి రాని సంఘాలను గూడా కలుపుకొని ఐక్యంగా పోరాడి ఉద్యోగుల కోర్కెలను పరిష్కరించుకోవాలన్నదే తమ ధ్యేయమని ఆయన చెప్పాడు.

తమ సంఘం పెద్ద, చిన్న అనే తేడాలేకుండా, అన్ని సంఘాలను సమైక్యపరిచి, ప్రాతమిక సభ్యుల ప్రమేయాలకు పాటుపడడమే సమన్వయ సంఘ లక్ష్యమని శ్రీ గురవయ్య ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

సమన్వయ సంఘంలో శ్రీ స్వామి నాథం అధ్యక్షతనగల తెలంగాణా ఎన్.జి.వోల సంఘాన్ని కలుపుకోరాదని తన్న సంఘంవారు ఏనాడూ అభ్యంతరం పెట్టలేదని ఆయన తెలిపాడు.

శ్రీ గురవయ్య యిలా అన్నాడు: '1986లో ఉద్యోగుల సమ్మె విజయవంతమయిందని ఎంతగా చెప్పుకొన్నాం. అయితే 35 రోజుల సమ్మె కాలానికి ప్రభుత్వం 'జీతం' ఇవ్వకపోవడంతో ఉద్యోగ సంఘాలలో స్తబ్ధత ఏర్పడింది. అనంతరం ప్రభుత్వం ఉద్యోగులకు ఉన్న అనేక రాయితీలను తొలగించింది.

దీనితో 1988 ఏప్రిల్ 11-12 తేదీలలో సచివాలయంలో కొన్ని సంఘాలు ఇష్టాగోష్ఠిగా సమావేశమై అంతా కలిసి ఐక్యంకావాలన్న అభిప్రాయానికి వచ్చాము. 12వ తేది సమావేశానికి ఎ.పి.ఎస్.జి.వీల సంఘంతోసహా 26 సంఘాలవారు హాజరయ్యారు. అందరూ సమైక్యంగా ఉండాలని నిర్ణయించి, అన్ని సంఘాల ప్రతినిధులు కలిసి అ నెల 14న ముఖ్యమంత్రికి కోర్కెలతో కూడిన వినతిపత్రం సమర్పించాము.

విద్య, పంచుగల వంటి అధ్యాపకులు ఇవ్వాలని, 53రోజుల సమ్మె కాలానికి జీతం చెల్లించాలని, రద్దు చేసిన రాయితీలు పునరుద్ధరించాలని ఆ వినతిపత్రంలో మేమంతా ముఖ్యమంత్రిని కోరాము. పొదుపు చర్య పేరుతో ఏ ఒక్కరినీ ఉద్యోగం నుండి తొలగించడం గానీ, రివర్స్ చేయడంగానీ చేయ

(మిగతా 8 వ పేజీలో)

పేదలకు చీరెలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 19:

పూర్వ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జయంతి పంరర్భంగా నేకంద్రాబాదుస్టేషన్ ఎదుట ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీఎన్. జనార్దనరెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు శనివారం 500మంది పేద మహిళలకు చీరెలు పంచిపెట్టారు.

అంతకు ముందు శ్రీమతి గాంధీ చిత్రపటానికి శ్రీ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం గాంధీ అనువత్రి సూపరింటెండెంటు శ్రీ జి. మోదకియాల్, జాతీయ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎల్. శ్రీనివాస్ అనుపత్రిలోని లోగుల జిరాక్సెలు, గుర్లు, పండ్లు పంచిపెట్టారు.

నేడే ఢిల్లీలో ఇడ్లీ పోటీ

న్యూఢిల్లీ, నవంబర్ 19:

భారత రాజధానిలో ఇడ్లీ తినే పోటీ 20న జరుగుతుంది. న్యూఢిల్లీనుండి వెలువడే ఈ పోటీని 'దేహారిక్షనడిగ' అనే మాసపత్రిక నిర్వహిస్తుంది.

15 నిముషాలలో ఎవరెక్కువగా ఇడ్లీలు తింటే వారికి బంగారు పతకం మెడో వేస్తాడు. తరువాత రెండుమూడుస్థానాలకు రజత, కాంస్య పతక బహుమతులు ఉండనే వున్నాయి.

పాల్గొనాలనుకుంటే అడిగినప్పుడల్లా పేరు నమోదు చేసుకున్నవారు పాల్గొనకుండా [illegible]

[illegible] రికార్డు 15 నిముషాలలో 38 ఇడ్లీలు.

సభలు-సమావేశాలు

నుశ్రుత మెడికల్ సెంటర్ మలక్‌పేట మహబూబ్ మాన్‌షన్ ఎదురుగా

సా. 4-30 ప్రారంభోత్సవం దా, ప్రకాష్ సి. రెడ్డి, రాష్ట్ర మాజీ ప్రభుత్వ న్యాయమూర్తి శ్రీ ఎస్. ఓబుల్‌రెడ్డి అధ్యక్షులు.

శంకరమఠం

సా. 6-30 దత్రద్రవ్యం శ్రీకాశీనాథుని సాంబశివరావు ప్రవచనం.

రవీంద్రభారతి

సా. 6.30 నాటకం కోన.మాజి. కోన రంగారావు కొంకణి సంస్థ.

వైశ్య పురిలో క్రమదానం ఉ. 7-00 రమణ శ్రీ అల్లోగ్ అధ్యక్షులు శ్రీ వి. రామనరసింహం, కార్యదర్శి శ్రీ ఎం. పద్మలత అధ్వర్యంలో

బంగారం, వెండి ధరలు

హైదరాబాద్ మార్కెట్

బంగారం 10గ్రా. కొనుగోలు ధర	రూ. 3030
.. అమ్మకం ధర	రూ. 3060
వెండి కె.జి.కొనుగోలు ధర	రూ. 6250
.. అమ్మకం ధర	రూ. 6250
చిల్లరధర	రూ. 6300

మద్రాసు మార్కెట్

కడ్డీవెండి కె. జి.	రు. 6600
స్థానికధర	రు. 6550
చిల్లరధర	రు. 67-00
బంగారం మేలిమి 10 గ్రాములు	రు. 3320
అపరంజి బంగారం	రు. 313.50

బొంబాయి మార్కెట్

వెండి కె.జి. 999 రకం	రు. 6499
.. 916	రు. 649 3
బంగారం మేలిమి 10 గ్రాములు	రు. 3210
.. 22 కేరట్లు	రు 2942

'లోకాయుక్త' రాజకీయంకారాదు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 19:

కొత్త లోకాయుక్త నియామకం విషయంలో రాష్ట్ర గవర్నర్ అనుమతి రాజ్యాంగవరమయిన అంశాలతోకూడుకున్నది గాని రాజకీయాలతో కూడినది కాదని మాజీమంత్రి శ్రీ కె. కేశవరావు వ్యాఖ్యానించాడు.

శనివారంనాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ విషయంలోనైనా గవర్నర్ తీసుకోబోయే చర్య న్యాయవ్యవస్థను పరిరక్షించేదిగా ఉండాలని లోకాయుక్త అనే సంస్థ క్వాజీ న్యాయవ్యవస్థ అని రాజకీయాలలో అపవిత్ర నిర్మూలించే సమస్యను పరిష్కరించే సునిశితమైన సంస్థ అని అన్నాడు.

రాజకీయాలకు అనుమానాలకు తావు ఇవ్వకుండా అతీతమైన వ్యవస్థగా లోకాయుక్తకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉన్నదని ఆయన అన్నాడు.

మొదటి లోకాయుక్తగా నిష్పాతులైన న్యాయమూర్తి నిష్పక్షపాతంగా వ్యవహరించే శ్రీ ఆవుల సాంబశివరావును నియమించడంలో న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ ఇనుమడించిందని ఆయన అన్నాడు.

కొత్తగా నియమించే లోకాయుక్త జస్టిస్ అగర్వాల్ కూడా నిష్పాతుడు ఉన్నత విలువగలవ్యక్తే అని ప్రభుత్వం ఆయనను నియమించే పద్ధతులను చూస్తుంటే కొన్ని సందేహాలు కలుగుతున్నాయని ఆయన అన్నాడు.

జస్టిస్ అగర్వాల్ ఢిల్లీ హైకోర్టులో 5 రోజులు మాత్రమే ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారని, ఆ తదుపరి ఆయనను ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు విచారణ సంఘానికి అధ్యక్షుడిగా చేశారని, అయితే ఆయన పదవికి రాజీనామా చేసారని ఆయన తెలిపాడు.

జస్టిస్ అగర్వాల్ రాజీనామాను ప్రభుత్వం ఆమోదించిందో లేదో తెలియదని ఆయన అన్నాడు.

లోకాయుక్త చట్టం ప్రత్యేకంగా శాసనం ద్వారా చేయబడిందని ప్రత్యక్షంగా రాష్ట్ర శాసన సభకు బాధ్యత వహించ వలసి ఉన్నదని, అయితే గవర్నర్ విచక్షణా అధికారాలతో నియమకం జరగవలసి ఉన్నదని ఆయన అన్నాడు.

రాష్ట్ర ప్రభుత్వవ్యవహారాలు లేక పార్టీ వ్యవహారాలకు అతీతంగా లోకాయుక్త దుర్వినియోగం కాకుండా పరిరక్షించాలని ఆయన అన్నాడు.

ఎం. బి. నగరిలో శ్రీమతి గాంధి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జనార్దనరెడ్డి

పట్టాలుతప్పిన ఎక్స్‌ప్రెస్

కొచ్చిన్, నవంబర్ 19:

కంజన్‌రోడ్ సమీపంలోని చెడువల్లూరు వద్ద మంగళాపురం-త్రివేంద్రం డే ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు.

రాళ్లు కొట్టుకొనేందుకు వడ్డెరలను అనుమతించాలి

ఆదోని, నవంబర్ 19:

యమ్మిగనూరు నియోజకవర్గంలోని బనవాసి పారం నందుగిం 360, 370 సర్వేనంబరు గల కొండలందు వడ్డెరలకు రాళ్ళు కొట్టుకొనుటకు ఉచితంగా అనుమతి ఇవ్వాలని బనవాసి పారం ఉపసంఘాలకుల ద్వారా ముఖ్యమంత్రి, పురపాలక శాఖ మంత్రి గనుల శాఖ మంత్రి, జిల్లా కలెక్టరుకు లేఖ రాసి అర్.టి.వోకు విజ్ఞప్తి చేసినట్లు జిల్లా వడ్డెర సంఘం జాయింట్ సెక్రటరీ శ్రీ వి.సి.గోపాల్ అన్నారు. బనవాసి స్టోన్ క్వారీ వర్కర్సు కాంట్రాక్టు కోఆపరేటివ్ సొసైటి వడ్డెర కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వి. నరసప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ వి.సి.గోపాల్ అన్నారు.

రాష్ట్రంలో దాదాపు 36 లక్షల మంది వడ్డెర కులం వారున్నారని అర్థిరంగా, రాజకీయంగా వెనుకబడియున్నారని. కారీకమైన కఠినవృత్తులు రాళ్ళు పగులు కొట్టుట, మట్టిపని చేయుట యందు నిపుణులైయున్నా రెండు పుటలా భోజనాన్ని నోచుకోవడం లేదని. బాలాబోట్ల రాయికొట్టు కోడాన్ని అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూన్నారని, వడ్డెర వారిని హీనంగా చూస్తూన్నారని శ్రీ వి.సి. గోపాల్ ఆవేదన వ్యక్తం చేశాడు.

ప్రభుత్వం ప్రకటించిన విధింగా స్టోన్ క్వారీ కార్మికులైన వడ్డెరవారికి ఉచితంగా కొండలయందు రాళ్ళు కొట్టుకొనుటకు అనుమతి ఇవ్వాలని జిల్లా వడ్డెర సంఘం జాయింట్ సెక్రటరీ శ్రీ వి.సి. గోపాల్ కోరాడు. (కం)

రైతులకు న్యాయమైన ధరలు

బళ్ళారి, నవంబర్ 19:

అవార్డధాన్యాల రవాణా పెరుగుదలను తగ్గుదలను అరికట్టుటకు, రైతులకు అనుకూలంగా న్యాయమైన ధరను నిర్ణయించి, రైతులనుండి ఆహారధాన్యాలను కొనడానికి కర్నాటక రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది. వరి క్వింటాల్ ధర రూ. 160=00, పప్పుదినుసులు క్వింటాల్‌ధర 360.00రూపాయలు, జొన్న, మొక్కజొన్న, రాగులు క్వింటాల్‌ధర రూ. 145,00లుగా నిర్ణయించాడు.

చేసిన మార్కెట్‌లలో రైతులు తమ ధాన్యాలను అమ్మవలసింగా ఫుడ్‌అండ్ సివిల్ సప్లైస్ డిప్యూటీ డైరెక్టర్ తెలియజేశాడు.

స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జయంతి సందర్భంగా నాంపల్లిదర్గాలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న పి.సి.సి. అధ్యక్షులు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి.

దేవుల్‌గూడాలో ఇందిరా జయంతి

హైదరాబాద్, నవంబర్ 19:

దేవులగూడాలోని ధారత్ సేవక్ సమాజ్ రాష్ట్ర కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జయంతుత్సవా కార్యక్రమం మనంగా జరిగింది.

రాష్ట్ర సమాజ్ శాఖ చైర్మన్ శ్రీమతి పి. కృష్ణమ్మ అధ్యక్షతవహించారు శ్రీమతి ఇందిరాగాంధి జీవిత విశేషాంశాలు ప్రసంగించారు. నగర శాఖ చైర్మెన్ శ్రీ కె. వెంకటేశ్, జనరల్ కౌన్సిలర్ మెండ శ్రీ శివానందం శ్రీ టి. నరసింహారావుగారు, శ్రీ శ్రీనివాసరావుగారు మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి టి. జానకి శ్రీమతి ఇందిరాగాంధి జీవిత విశేషాలను వివరించారు. గుంటూరు జిల్లా శాఖ చైర్మెన్ శ్రీ టి. జి. ఎస్. రాజా చౌదరి విజయవాడ అర్బన్ జిల్లా చైర్మెన్ శ్రీ చెమర్తి నాగేశ్వరరావు శ్రీ శరత్‌బాబు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర సమాజ్ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ రాజమౌళి వందన సమర్పణ చేశారు.

తె. దే కార్యవర్గ సమావేశాలు

హైదరాబాద్, నవంబర్ 19:

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సమావేశం 'తెలుగు విజయం'లో ఈ నెల 21వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది.

రాష్ట్ర పార్టీ విస్తృత కార్యవర్గ సమావేశం ఈ నెల 22వ ఉదయం 11 గంటలకు 'తెలుగు విజయం'లో మొదలవుతుంది. ఈ విస్తృత సమావేశంలో వివిధ జిల్లాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొంటారు.

చుక్కనీరు వృధాకారాదు

(1 వ పేజీ తరువాయి)

నీటిని ప్రజలకు త్రాగడానికి కాని, పొలాలను సస్యశ్యామలం చేసుకోడానికి గాని ఉపయోగించడానికే తమ ప్రభుత్వం అంకితమయివుందని ముఖ్య మంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఉద్ఘాటించారు.

పేదరికం నిర్మూలన, రైతు సంక్షేమం, తమ ప్రభుత్వలక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

కడప జిల్లా సిద్ధవటం మండలంలోని బాకరాపేట సమీపంలో ఉద్దేమడుగు వద్ద గాలేరునగరి సృజన స్రవంతి పథకంలో భాగమయిన ఉద్దేమడుగు రిజర్వాయరు నిర్మాణానికి రామారావు శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు.

ఉద్దేమడుగు జలాశయ నిర్మాణం పూర్తయ్యాక కడప జిల్లాలోని 18 మండలాలకు చెందిన లక్ష 35 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ఆయన తెలిపారు.

వ్యవసాయానికే గాక, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలకు మంచినీటి సౌకర్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. 320 టి. ఎం. సి. ల మిగులు జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోకుండా వాడుకునే హక్కు తెలుగు ప్రజలకు ఉందని ఆయన అన్నారు.

ఈ 320 టి.ఎం.సి.ల నీటిలో కేవలం 35 టి.ఎం.సి.ల నీటిని గాలేరు-నగరి ప్రాజెక్టుద్వారా వ్యవసాయానికి త్రాగునీటి సౌకర్యానికి వినియోగిస్తామని ఆయన అన్నాడు.

తమ ప్రభుత్వానికి ప్రాంతీయ భేదాలులేవనీ, నీటిసరఫరా విషయంలో తమ ప్రభుత్వం ఏటువంటి వివక్షత చూపడంలేదని ఆయన పేర్కొన్నాడు.

చిత్రావతినదిప్యాలెన్సింగ్‌రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు తమ వాటాగా చెల్లించవలసిన రు.1.5 కోట్లు చెల్లించే పరిస్థితిలో రైతులు లేరనీ, దానిని మినహాయించి ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతించవలసిందిగా కార్మిక మంత్రి శ్రీ పి. శివారెడ్డి చేసిన అభ్యర్థనను ముఖ్యమంత్రి అంగీకరిస్తూ ఈ విషయాన్ని పరిశీలించి పరిష్కరించగలనని హామీ ఇచ్చారు.

అలాగే రాష్ట్ర ఆర్థిక కార్యక్రమాల అమలు మంత్రి శ్రీ సి. రామచంద్రయ్య చేసిన అభ్యర్థన మేరకు కడప జిల్లాలోని వస్త్ర స్థలాలను స్వాధీనపరచుకొని వాటిలో గురుకుల పాఠశాలలు నెలకొల్పినట్లయితే బాలురకు, బాలికలకు రెండు గురుకుల పాఠశాలలు వేరువేరుగా మంజూరు చేస్తామని శ్రీ రామారావు హామీ ఇచ్చారు.

మంత్రులు శ్రీయుతులు కె.ఇ. కృష్ణమూర్తి, పసరతనాగేశ్వరరావు పి. శివారెడ్డి, సి. రామచంద్రయ్య మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రాంతీయవిభేదాలకు అతీతమని అన్నారు. కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థానికై ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నారనీ, వారి దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని విజ్ఞప్తిచేశారు.

మంత్రులు శ్రీయుతులు పరూఖ్. కె. జానారెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ శివరామకృష్ణయ్య వందన సమర్పణ చేశారు. (వి)

దేశంలో అతి తక్కువ ప్రమాదాలు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో రికార్డయినందు వల్ల 1987-88 సంవత్సరానికి రోడ్డు భద్రతకు సంబంధించిన జాతీయ బ్రోచీ ఆర్టీసికి దక్కింది. కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి శ్రీ రాజేష్ పైలట్ నుంచి బ్రోచీని అందుకుంటున్న ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. విజయరామారావును చిత్రంలో చూడవచ్చు.

ఆర్టీసి ఎం.డి. ఘెరావ్

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 19:

బస్సు చార్జీలు పెంచినందుకు నిరసన ప్రకటిస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య అఖిల భారత యువజన సమాఖ్యకు చెందిన కార్యకర్తలు ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విజయరామారావును శనివారంనాడు ఘెరావ్‌చేశారు.

హిమాయత్‌నగర్‌లో ఉన్న ఆయన నివాసానికి వెళ్ళి ఉదయం 10 గంటలకు నుంచి 12 గంటల వరకు వారు ఆయనను గెరావ్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. తర్వాత పోలీసులు రంగప్రవేశం చేసి 40 మందిని అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో విద్యార్థి సమాఖ్య నాయకుడు శ్రీ సత్యం, యువజన సమాఖ్య నాయకుడు శ్రీ రాజేందర్ ఉన్నారు. బస్సు చార్జీలు పెంచగుడలను తక్షణం ఉపసంహరించుకోవాలని, అరెస్టుచేసినవారిని విడుదల చేయాలని విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు.

గుంటూరులో కలువబాల పోటీలు

గుంటూరు, నవంబర్ 19:

'ఆంధ్రపత్రిక ప్రచురణ మహిళా పక్షపత్రిక కలువబాల, గుంటూరు జేసీస్ అసోసియేషన్‌ల సంయుక్త నిర్వహణలో శనివారం నాడు స్థానికప్రాడీ పేటలోని నాగార్జున సంగీత నృత్యకళాశాలలో కూచిపూడి, భరత నాట్యం పోటీలు సైభవోపేతంగా జరిగాయి.

ఈ పోటీలను జేసీస్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ వి. సి. ఆర్. రెడ్డి ప్రారంభిస్తూ భారతీయసంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబింపజేసే నాట్యకళ దేశమంతా గౌరవించబడుతున్నదన్న దృష్టితో ఆంధ్ర పత్రిక సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

జేసీస్ కోఆర్డినేటర్ శ్రీ గండం కృష్ణ స్వాగతం పలుకుతూ పోటీ ఉద్దేశ్యాలను వివరించారు.

ప్రముఖ నృత్యదర్శకులు శ్రీమహంకాళి సూర్యనారాయణశర్మ, శ్రీమతి వై. సుబ్బలక్ష్మి, శ్రీమతి బి సీత పోటీల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ జె. సి. వి. డి. గాంధి, శ్రీ తుమ్మల రామప్పామిరెడ్డి, శ్రీ రమా మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కళాశాల వ్యవస్థాపకులు శ్రీ కె. ఎస్. ఆర్. ప్రసాదరావు కళాకారులను అభినందించారు.

పోటీ వివరాలు: భరతనాట్యం సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి కుమారి జి. శరీన (హనుమాయమ్మ జూనియర్ కళాశాల-అష్టపది). జూనియర్ విభాగంలో కుమారి జి.వి.కళ్యాణి (స్టార్ బాలికల పాఠశాల — తిల్లాన). ద్వితీయ బహుమతి శ్రీదేవి (కారా కాన్వెంట్.) కూచిపూడి సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి కుమారి జె. లావణ్య (వెంకటేశ్వర బాల కుటీర్ - భామాకలాపం). ద్వితీయ బహుమతి కుమారి ఆర్.వి.ఎల్. శైలజ (ప్రభుత్వ మహిళాకళాశాల - దశావతారాలు) జూనియర్ల విభాగంలో ప్రథమ బహుమతి రాధికారాణి (వెంకటేశ్వరా బాలకుటీర్). ద్వితీయ బహుమతి కంఠుర్తి వరలక్ష్మి (బంగ్లమూడి హైస్కూల్). తృతీయ బహుమతి నాగ పవన సౌందర్య (విజయవాడ సిటీ పబ్లిక్ హైస్కూల్) ప్రత్యేక బహుమతులు ఎమ్. భరణి (శ్రీనాథ కాన్వెంట్). గన్నేపూతి విజయలక్ష్మి (నాగార్జున కళాశాల).

ఇందిరకు నివాళులు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 19:

శ్రీమతి ఇందిరాగాంధీ జననంలో భారతగడ్డ పునీతమైందని, ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే నాయకురాలో ఆమె ఒకరని పలువురు వక్తలు శనివారంనాడు జరిగిన ఆమె జయంతి సభలో పేర్కొన్నారు.

పి.సి.సి అధ్వర్యంలో గాంధీభవన్‌లో జరిగిన సభలో కాంగ్రెస్ నాయకులు శ్రీ సి. జగన్నాథరావు, శ్రీ కె. కేశయ్య, సయ్యద్ ముబషీర్‌షా తదితరులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

మొరార్జీ తదితర నాయకులు వ్యతిరేకించి అందరికి వదనికి ఎసగు వస్తుందని బెదిరించినా లొంగకుండా ఎంతో ధైర్యంతో ఆమె బాంకుల జాతీయకరణ చేసిందని శ్రీ కేశయ్యఅన్నాడు. ఇందువల్ల దళిత వర్గాల వారికి ఎంతో మేలుచేకూరిందని, హరిజనులు శ్రీమతి గాంధీని తల్లిగా చెప్పుకుంటున్నారని ఆయన చెప్పాడు.

కోటి మంది నిక్కుల జనాభాతో బలిష్ఠమైన ఎర్పాటుకు ఆమె బతుకుని ఉంచే ఈ రోజు జీవించి ఉండేదని చెప్పాడు. అయితే కాను, తన కుటుంబం సర్వనాశనమై పోయిన దేశ ఐక్యతకు తన ఆమె దామోదరించిందని శ్రీ [illegible] అన్నారు.

శ్రీ జగన్నాథరావు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ వల్లనే బడుగు వర్గాల వారి జీవితాల్లో వెలుగువచ్చిందని, బాంకుల జాతీయకరణ ఆమె తీసుకున్న చర్యలలో ఎంతో గొప్పదని తెలిపాడు.

బడుగువర్గాలకు, మైనారిటీలకు శ్రీమతిగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని సయ్యద్ ముబషీర్‌షా అన్నాడు. శ్రీ తప్పులూరి మల్లికార్జున శర్మ, అశోక్‌సింగ్ కూడా మాట్లాడారు పి.సి.సి, మేధావుల విభాగం కన్వీనర్ శ్రీ పి. వి. రంగారావు మొదలు స్వాగతం చెప్పారు.

అర్చక పరీక్షలకు శిక్షణ

హైదరాబాదు, నవంబర్ 19:

1988 డిసెంబర్ 12, 13 తేదీలలో జరుగనున్న అర్చక(ఆగమ) పరీక్షలకు హాజరు కాగోరుతున్న అభ్యర్థుల సౌకర్యం కోసం కోసం ఆయా సంబంధితఆగమాలలో పల్వతారికంతకి తగిన తరగతులను దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహిస్తుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోదచ్చునని తగిన కాపు సంపత్ మండలి సభ్యులు బన శ్రీ గోలి రాధాకృష్ణమూర్తి తెలియచేస్తున్నారు.

ఈ శిక్షణా తరగతులు నవంబరు 21వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఎంపిక చేసిన కేంద్రాలలో మాత్రమే జరుగుతాయి. శిక్షణా కాలంలో ఆయా కేంద్రాలకు హాజరైన అభ్యర్థులకు ఉచిత భోజన వసతుసాయాలు ఏర్పాటు చేశారు. మిగిలిన ఖర్చులు అన్ని ఎవరికి వారే భరించవలసి వుంటుంది. ఈ క్రింది కేంద్రాలలో తరగతులు నడుస్తాయి.

శైవ ఆగమం: శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం. ప్రొద్దుటూరు (కడప జిల్లా), వైదిక (స్మార్త) ఆగమం: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, విజయవాడ (కృష్ణాజిల్లా). పాంచరాత్ర ఆగమం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం యాదగిరిగుట్ట(నల్గొండ జిల్లా) వైఖానస ఆగమం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, ద్వారకాతిరుమల(పశ్చిమగోదావరిజిల్లా) తంత్రశాస్త్ర(వైష్ణవ) ఆగమం: శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం, మంత్రాలయం (కర్నూలు జిల్లా) వీర శైవ ఆగమం; శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం శ్రీశైలం(కర్నూలు జిల్లా)

ఫ్రంటుకు పట్టం కట్టాల్సిన బాధ్యత ప్రజలదే

(1 వ పేజీ తరువాయి)

పునరుద్ఘాటించారు.

సభకు అధ్యక్షత వహించిన రోడ్లు-భవనాలశాఖ మంత్రి శ్రీ కుందూరు జానారెడ్డి ప్రసంగిస్తూ తెలుగుదేశం ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలుచేయటానికి కాంగ్రెస్‌పార్టీ చేస్తున్నదని మంత్రులను విజయం చేయమని ప్రజలను కోరారు.

ఎలాటి రాజకీయపరమైన ఉద్దేశాలలో తమ ప్రభుత్వం ఈ పథకాలను అమలుపరచటంలేదనీ, నిజంగా ప్రజల అవసరాల మేరకే తాము పంచేసు పథకాలను చేపడుతున్నామని శ్రీ జానారెడ్డి చెబుతూ శ్రీ ఎన్టీఆర్ పట్ల నల్గొండ జిల్లా ప్రజలు సదా విశ్వాసపాత్రులుగా వుంటారన్నారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘుమారెడ్డి తొలుత స్వాగతం పలికారు. చివరి మంత్రులు పర్వతశ్రీ శ్రీ కె.యు. కృష్ణమూర్తి, వసంతనాగేశ్వరరావు, ఇంద్రారెడ్డి, ప్రతిభాభారతి ప్రభృతులు అసీనులయ్యారు.

వందన సమర్పణ చేసిన పి.సి.సి. శాసన సభ్యుడు శ్రీ బద్దుపాహోన్‌మాట్లాడుతూ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ద్వారా జంటనగరాలకు నీళ్ళందించవలసినదే న్యాయసమ్మతంగా లేదని విమర్శించారు.

సదానంతరం బలహీన వర్గాలవారికి, రైతాంగానికి సుమారు రు. 50లక్షల పైచిలుకు రుణాలను శ్రీ ఎన్టీఆర్ పంపిణీ చేశారు.

టెంట్లు కూలాయి

శ్రీ ఎన్టీఆర్‌ను చూసేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష జన వాహినిని అదుపులో ఉంచటం పోలీసులకు సాధ్యంకాలేదు. తొక్కిసలాట జరిగినప్పుడు లాఠీ ఛార్జి చేశారు. పెక్కు టెంట్లు కూలిపోయాయి.

మొరార్జీకి కంటి ఆపరేషన్

బొంబాయి, నవంబర్ 19:

మాజీ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌కు కుడి కంటిలో శుక్లాలు ఏర్పడినందువల్ల చేయు స్థానిక శస్త్రచికిత్స అనుపత్రిలో ఆపరేషన్ నిర్వహిస్తారు.

బాంబర్ కూలిపోయింది

రావిడసిటీ, దక్షిణదక్షిణ, నవంబరు 19:

అమెరికా వైమానికదళ స్థావరమైన క్వీన్ పర్వత్‌లో ఒక 'బి-1బి', బాంబర్ కూలిపోయింది. ఇదిగత రెండు మిదు సమయం రోజులలో రెండవ ప్రమాదం. బాంబర్‌లోని నలుగురు సిబ్బంది క్షేమంగా పారాచూట్లతో దూకేశారు.

మందకొడిగా పోలింగ్

హైదరాబాద్, నవంబర్ 19

పాకిస్తాన్‌లోని నాలుగు ప్రాంతీయ శాసన సభలకు శనివారంనాడు పోలింగ్ మందకొడిగా సాగింది.

బుధవారంనాడు జాతీయ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో పరిశీలకులు ప్రభుత్వం భవనలో చిక్కు పడటంతో పాటు ఎన్నికల పట్ల ఓటర్లు అంతగా ఆసక్తి కనపరచలేదు. ఏ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల రద్దీ కనిపించలేదు.

శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కీలక ప్రాంతాలలో పైన్యాన్ని నియమించారు. ఈ ఎన్నికలలో 460 ముస్లిం స్థాన

శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 19: శ్రీశైల పర్యాటక అభివృద్ధి సంస్థ కార్తీక పౌర్ణమి సందర్భంగా సూపర్ లక్స్ బస్సులను ఈ నెల 19నుంచి 27 వరకు ప్రతి రోజు నగరం నుంచి సాయం 11-30 గంటలకు శ్రీశైలం వెళ్లుటకు ఏర్పాటు చేసిందని రానుపోను టికెట్లు 100 రూపాయలు చెల్లించాలని సంస్థ ఒక ప్రకటన తెలిపింది.

రేసుల ఎంపికలు

హైదరాబాదు, నవంబర్ 19: ఆదివారం (20-11-88)నాడు జరిగే హైదరాబాద్ రేసుల ఎంపికలు

1వ రేసు
1. కంచియా
2. వాక్ ఓవర్

2వ రేసు
1. ఒరిజినల్ ప్లేమ్
2. ఆల్ ది టైమ్

3వ రేసు
1. మోస్ట్ ఇంప్రెసివ్
2. ఫెస్టివ్ టైలర్

4వ రేసు
1. ఆల్పిన్ గరల్
2. రెయిన్ బోకన్నర్
3. యు. మైనర్

5వ రేసు
1. నియోప్రిన్స్
2. కలాన్

6 రేసు
1. బ్లాక్ కామెడి
2. కాలా ప్రిన్స్
3. కింగ్ అవ్ రోమ్

7వ రేసు
1. అమిన్
2. రియల్ పెరల్
3. ఇల్యూషన్

డేస్ బెస్ట్: ఆల్పిన్‌గరల్

జాక్‌పాట్: 3,4,5,6,7
ట్రిబుల్: 5,6,7
కలాన్: 4,6,7

బస్సు ఛార్జీల హెచ్చింపును నిరసనగా ఆర్టీసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విజయరామారావును శనివారం నాడు మెరావ్ చేస్తున్న ఎ.ఐ.ఎస్.ఎఫ్. కార్యకర్తలు.

ఆడితప్పితే ఆచరణ ఎక్కడ?

(వ పేజీ తరువాయి)

మని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ తర్వాత ప్రభుత్వం అధ్యాస్పులను ఇచ్చింది.

పొదుపు చర్యల గూర్చి అందుకు నియమింపబడిన మంత్రివర్గ ఉప సంఘానికి సూచనలు చేయవలసిందిగా ముఖ్యమంత్రి చెప్పడంలో మేనెలలో 25 అంశాలతో మేము మంత్రివర్గ ఉపసంఘానికి వినతిపత్రం ఇచ్చి వాటిలో వివిధ అంశాల గూర్చి విపులంగా చర్చలు జరిపాము.

ఏప్రిల్ 23న జరిగే సమావేశానికి అన్ని సంఘాలను ఆహ్వానించాము. 32సంఘాలు వచ్చాయి. మే 3వ తేదీ జరిగిన సమావేశానికి ఎ.పి.ఎన్.జి.ఓ.ల సంఘంతోబాటు 50సంఘాల హాజరయ్యాయి. మే నెల 25న సమన్వయ సంఘం ఏర్పాటి 27మంది సభ్యులు నామినేట్ చేయబడ్డారు. 86 ప్రివరలో ఎ.పి.ఎన్.జి.ఓ.ల సంఘం సమావేశపై సమన్వయ సంఘం ఏర్పాటుచేయాలని తీర్మానం చేసింది.

మే నెల 3న జరిగిన సమావేశంలో లక్ష సంతకాలతో ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించాలనీ, జూలై 5న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా నిర్వహించాలనే కార్యక్రమాలను నిర్ణయించాము. 1 లక్ష 25 వేల సంతకాలతో జూలై 5న ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించాము. ఉద్యోగులలో ఐక్యత కోసమే ఈ కార్యక్రమాలన్నీ చేశాము, అని శ్రీ గురవయ్య వివరించారు.

సమన్వయ సంఘానికి ఎ.పి.ఎన్.జి.ఓ.ల సంఘానికి చెందిన శ్రీ ఎస్. ప్రభాకరరావును సమన్వయకర్తగా నియమించారు.

ఉద్యోగుల ఉమ్మడి కోర్కెలకు సమన్వయ సంఘం పోరాడాలనీ, శాఖా పరమైన ఉద్యోగుల సమస్యలను ఆయా సంఘాలు పరిష్కరించడానికి కృషి చేయాలనీ, ఏ ఒక్కరికీ నష్టం, కష్టం కలుగకపోతే సమన్వయ సంఘమే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అనుకొన్నామని ఆయన తెలిపారు.

జూలై 16న ఉద్యోగుల కోర్కెలపై ప్రభుత్వం సమన్వయ సంఘ నాయకులను చర్చలకు ఆహ్వానించినట్లు ఆయన చెప్పారు.

అక్టోబర్ 2న జరిగిన సమావేశంలో నవంబర్ 6న రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యులను నియమించాలనుకొన్నాము గాని, ఆ సమావేశానికి ఎ.పి.ఎన్.జి.ఓ.ల సంఘం హాజరుకాలేదని శ్రీ గురవయ్య చెప్పారు.

ఎ.పి.ఎన్.జి.ఓ.ల సంఘంలో సభ్యత్వంగల శాఖాపరమైన సంఘాలను మీద విధించిపెట్టడానికి నిరాకరించినట్లు సంయుక్త కార్యాచరణ సంఘ అధ్యక్షుడు శ్రీ పి. వి. రమణయ్య ఆరోపించారని అనగా, ఎ.పి.ఎన్.జి.ఓ.ల సంఘానికి చెందిన శ్రీ ప్రభాకరరావు సమన్వయ సంఘానికి సమన్వయకర్తగా ఒకసారి అంగీకరించి, ఇప్పుడు ఆ సంఘాలు సమన్వయ సంఘంలో ఉండరాదనడానికి ఆస్కారం ఎక్కడ ఉందని శ్రీ గురవయ్య ప్రశ్నించారు.

పైగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో గతంలో 5 సంఘాలకే ప్రభుత్వం ప్రాతినిధ్యం ఇచ్చిందనీ, ఇప్పుడు శాఖా పరమైన సంఘాలను గూడా ప్రభుత్వం గుర్తించి, 36 సంఘాలకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ప్రాతినిధ్యం కల్పించిందనీ, ఆ శాఖా పరమైన సంఘాలు మాలో కలిసి పని చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చాయని శ్రీ గురవయ్య తెలిపారు.

విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు పంపిణీ

నిర్మల్, నవంబర్ 19: అనుపచ్చరేషన్ కార్డు గల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులను సత్వరమే సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నిర్మల్ మండలశాఖ అధ్యక్షులు శ్రీ మహేష్ చందర్, ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నగం విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా ప్రాథమిక పాఠశాలలోని అనుపచ్చరేషన్ కార్డు గల విద్యార్థులకు పంపిణీ కావల్సిన ఉచిత జాతీయపాఠ్య పుస్తకాలు, దుస్తులు ఇంతవరకు సరఫరా కానందున విద్యాబోధనకు కొంత అవరోధం కల్గుతోందని, తల్లితండ్రులు మార్కెట్లో జాతీయ విద్య పుస్తకాలు కొందామని ప్రయత్నం చేసినా అవి లభ్యం కావడం లేదని, అధికారులు నిర్లక్ష్యం విడనాడి పుస్తకాలు, దుస్తులు త్వరలోనే సరఫరా చేయాలని శ్రీమహేష్ చందర్, శ్రీరమేష్‌కుమార్ తమ ప్రకటనలో కోరారు.

గతంలో రద్దు చేసిన కోర్కెలన్నింటిని ప్రభుత్వం పునరుద్ధరించాలని, వివిధ యాజమాన్యంలో ఉన్న విద్యను ఒకే గొడుగు క్రింద చట్టబద్ధమైన విద్యాబోధనకు అప్పగించాలని 370 జి.వోను పూర్తిగా రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నిర్మల్ మండల శాఖ కోరింది.

(కం)

గోర్బచేవ్‌కి సవాలు ఇస్తోనియా రిపబ్లిక్

బర్లిన్ (రష్యా), నవంబర్ 19: గోర్బచేవ్ ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు ఒక పక్క బలిష్టమైన మద్దతు లభిస్తూ ఉండగా ఇస్తోనియా రిపబ్లిక్ సర్వస్వతంత్ర స్వతంత్ర రాజ్యంగా వెలసింది. ఇస్తోనియా లెజిస్లేటర్ అత్యవసర సమావేశం జరిపి ఈ నిర్ణయం తీసుకొంది.

రష్యా చట్టాల కంటె ఇస్తోనియా చట్టాలే ప్రముఖమైనవని ఇస్తోనియా సుప్రీం సోవియట్ ప్రకటించింది.

ఇస్తోనియా తన భూమి, సహజ వనరులు ఫాక్టరీలు, బాంకులు, పొలాలు గృహనిర్మాణాలపై పూర్తి అధికారం చెలాయిస్తుందని చట్టాలను, రాజ్యాంగాన్ని సవరణ చేసింది.

మాస్కో ఆదేశాలను వీటోచేసే అధికారం కూడా సంపాదించింది. విదేశ సైనిక వ్యవహారాలలో తప్ప గోర్బచేవ్‌కి ఇది పెద్ద సవాలే. దీనివల్ల అనేక జాతీయ సమస్యలు మరింత జటిలం కాకతప్పదు. లోగడ ఇటువంటి సమస్యే ఉత్పన్నమయింది. అది నాగోర్నోఖరాబక్ ప్రాంతం కూడా స్వయంపాలనకోరింది. పెద్ద ఉద్యమం జరుగుతోంది. అయితే ఇస్తోనియా సమస్యకంటే అది అంత కష్టతరం కాదు.

సోకెరన్ పబ్లిక్‌గా ఇస్తోనియా అవతరించడమంటే కాస్త తేడాతో స్వాతంత్ర్యం ఇస్తోనియా దేశం అవతరించినట్లే లెక్క.

ఇది నిజంగా గోర్బచేవ్‌కి అగ్ని పరీక్ష ఇస్తోనియాని గోర్బచేవ్ తన పిడికిలిలో ఉంచుకోవడం కష్టమే.

సోవియట్ రష్యాలోని 15 రిపబ్లికలకంటె బాల్టిక్‌రిపబ్లిక్‌అయిన ఇస్తోనియా లట్వియా, లిథువేనియా ఎంతో ప్రగతిని సాధించాయి. ఎక్కువ స్వేచ్ఛ కావాలని ఇస్తోనియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మాస్కోతో తగాదాపడుతూ వచ్చారు.

పి.సి.సి అధ్యక్షుడు జనార్ధనరెడ్డి సుఖీభవా!

బద్వేల్, నవంబర్ 17: రాయలసీమ శ్రేయోభిలాషి శ్రీజయానందసరస్వతి ఇక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి దేశంలో శాంతిభద్రతలు, ప్రజలకు న్యాయమైన పాలన కల్పించే సమయం రాబోతున్నదని, జనకర్షణ పథకాలలో అసత్యవాగ్దానాలు, అనవసర శంకుస్థాపనలు, రోడ్డు రిగ్గింగులో మూర్ఖిల్లుతున్న రాష్ట్రాన్ని సరిదిద్ది వెలుగుబాటలో నడిపించగల ప్రజాశక్తి స్వరూపుడు శ్రీఎన్.జనార్ధనరెడ్డిని పి.సి.సి. అధ్యక్షునిగా చేసినందుకు స్వామిజీ ఆశీస్సులు తెలిపారు.

(కం)

COMBINED DEFENCE SERVICES EXAMINATION, MAY 1989

Combined Defence Services Examination, May 1989 will be held by the Union Public Service Commission for admission to the Indian Military Academy, Naval Academy, Air Force Academy and Officers' Training Academy. Details of Examination e.g. eligibility conditions, scheme and specimen application form etc. will be published in the Employment News/Rozgar Samachar and other leading daily newspapers on 26th November, 1988

Candidates Please Note : For application forms — Wait for an advertisement from UPSC.

DAVP 88 4012

లీఫిన్ ఇండియా లిమిటెడ్

1-2-593/4/ఎ, రామచంద్రామిషన్ రోడ్, గగన్‌మహల్, హైదరాబాద్ 500029.

పబ్లిక్ డిపాజిట్ స్కీములు

రెగ్యులర్ ఇన్‌కం స్కీము

కాలం	కనీస మొత్తం	వడ్డీరేటు
1సం॥	రూ. 1,000	14%
2సం॥లు	రూ. 1,000	14%
3సం॥లు	రూ. 1,000	14%

* నెల నెలా వడ్డీ చెల్లింపు.
* అదనపు మొత్తాలు రూ. 500 గుణకాలలో అంగీకరించబడును.

క్యుములేటివ్ డిపాజిటు స్కీము

కాలం	కనీసమొత్తం	గడువుతీరినతర్వాత లభించేమొత్తం
6 నెలలు	రూ. 1,000	రూ. 1,067
1సం॥	రూ. 1,000	రూ. 1,150
2సం॥లు	రూ. 1,000	రూ. 1,320
3సం॥లు	రూ. 1,000	రూ. 1,518

* 6నెలల డిపాజిట్లకు యేడాదికి 13% వంపున వడ్డీ నెలనెల కలుపబడును.
* 1, 2, & 3 యేండ్ల డిపాజిట్లకు యేడాదికి 14% వడ్డీ నెలనెలా కలుపబడును.
* అసలు మరియు వడ్డీగడువు తీరిన తర్వాతచెల్లింపబడును.
* అదనపుమొత్తాలు రూ. 500/- గుణకాలలో అంగీకరింపబడును.

1) వడ్డీ నెల నెలా చెల్లింపబడుతుంది. (2) బయటి ప్రాంతాల చెక్కులు సమాన విలువతో అంగీకరింపబడును. (3) అప్పిత్రపై తిరిగి చెల్లింపు : గడువు తీరక ముందే తిరిగి చెల్లింపుకు వీలవుతుంది. (4) చెక్కు/డి.డి. అందిన తేది నుండి వడ్డీ లెక్కింపబడును.

(నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీస్ (రిజర్వు బ్యాంక్) డైరెక్షన్స్ 1977 మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీస్ పబ్లిక్ డిపాజిట్స్ (నాన్-బ్యాంకింగ్ కంపెనీస్ (అడ్వర్టైజ్‌మెంట్) రూల్స్ 1977 ప్రకారం నిర్దేశించిన వివరాలు :

ఎ) కంపెనీ పేరు : లీఫిన్ ఇండియా లిమిటెడ్.
బి) కంపెనీ స్థాపించిన తేది : 27 మార్చి 1986.
సి) కంపెనీ నిర్వహించు వ్యాపారం-ప్రాంచీలు, మరియు అనుబంధ సంస్థల వివరాలతో సహా. : అర్హత కొనుగోలుకు ఆర్థిక సహాయం మరియు పరికరాలు గుత్తకు యివ్వడం ఈ కంపెనీకి, ప్రాంచీలు, అనుబంధ సంస్థలు లేవు.
డి) కంపెనీ యాజమాన్యం గురించి సంక్షిప్త సమాచారం. : బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అజమాయిషీ మరియు పర్యవేక్షణలో మేనేజింగ్ డైరెక్టరుచే కంపెనీ నిర్వహించబడుతున్నది.

ఇ) డైరెక్టర్ల పేరు, చిరునామా మరియు వృత్తి :

క్రమసంఖ్య	పేరు	చిరునామా	వృత్తి
1)	శ్రీ కృష్ణదూపాల్, బి.ఎస్‌సి. ఎం.ఎస్. (కెమికల్ ఇంజనీరింగ్) (పూర్తికాలపు డైరెక్టర్)	'మధుపాల్' 3-6-416/3, హిమాయత్‌నగర్, హైదరాబాదు-500029.	వ్యాపారం
2)	శ్రీ ఎం.ఎస్. రాజమోహన్‌రావు. బి.కాం., ఎఫ్‌సిఏ.	C/o. ప్రిక్యూయస్ & కో. 156, తంబుచెట్టిస్ట్రీట్, మద్రాసు-600001.	చార్టర్డ్ అకౌంటెంట్
3)	డా॥ రోక నారాయణరెడ్డి ఎం.బి.బి.ఎస్., ఎం.డి.	100, బెంట్లీ అవెన్యూ. డెట్రాయిట్ ఎన్‌జె-07304 యుఎస్‌ఏ	డాక్టర్
4)	శ్రీమతి జి. మంజులారెడ్డి బి.ఏ.	3-6-476/3, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029	వ్యాపారం
5)	శ్రీ డి. రవిశంకర్‌రెడ్డి బి.కాం., ఎఫ్‌సిఏ (మేనేజింగ్ డైరెక్టర్)	1-2-593/4/A, రామచంద్రామిషన్ రోడ్, గగన్‌మహల్, హైదరాబాద్-500029.	వ్యాపారం

ఎఫ్) ప్రకటన తేదీకి రెండేళ్ల ముందుగల మూడు ఆర్థిక సంవత్సరాలు పన్నులేటాయించక పూర్వం మరియు లేటాయించిన తర్వాత వచ్చిన కంపెనీ లాభాలు మరియు నష్టపు సంవత్సరాలలో కంపెనీ ప్రకటించిన డివిడెండ్లు.

కాలం	పన్నులు లేటాయింపుకుముందు లాభం	పన్నులు లేటాయించబడిన తర్వాత లాభం		ఈ క్యిట్‌వాటాలపై ప్రకటించిన డివిడెండు
31-07-1986	రూ. లక్షలలో	రూ. లక్షలలో	రేటు	రూ. లక్షలలో
(మొదటి సంవత్సరం 4నెలలు 5రోజులు)	0.05	0.05	15%	(రూ. 360)
31-07-1987	3.36	2.77	15%	2.47
31-07-1988	9.39	9.35	18%	5.22

జి) ఇటీవలి ఆడిట్ చేయబడిన బెంచు బ్యాలెన్స్‌షీట్‌లో కనిపించిన విధంగా కంపెనీ యొక్క సంక్షిప్త ఆర్థిక స్వరూపం.

ఆస్తులు	31.7.87 రూ. లక్షలలో	31.7.88 రూ. లక్షలలో	అప్పులు	31.7.87 రూ. లక్షలలో	31.7.88 రూ. లక్షలలో
వాహనం	25.17	62.21	స్థిరాస్తులు	8.44	33.84
నిధులు మరియు మిగులు	0.35	4.52	పెట్టుబడులు	—	0.91
హామీవున్న ఋణాలు	19.93	33.44	ప్రస్తుత అప్పులు	47.71	103.93
హామీలేని ఋణాలు	6.76	26.39	ఋణాలు మరియు అడ్వాన్సులు		
ప్రస్తుత అప్పులు & లేటాయింపులు	4.16	12.12	విల్లల ఇచ్చులు	0.22	—
మొత్తం	56.37	138.68	మొత్తం	56.37	138.68

హెచ్) అగంతక అప్పులు : లేవు.

ఐ) ఎ) నిబంధనల క్రింద డిపాజిట్ల రూపంలో కంపెనీ సేకరించగల మొత్తం : రూ. 667.30 లక్షలు.
బి) 31-7-88 నాటికివున్న డిపాజిట్ల మొత్తం : రూ. 25.63 లక్షలు.

జె) ఈ ప్రకటన తేదీనాటికి కంపెనీకి గడువుమీరిన డిపాజిట్లు లేవు.

కె) కంపెనీ యొక్క క్రెడిట్ విధంగా ప్రకటిస్తున్నది :
ఎ) కంపెనీకి వర్తించు నిబంధనలను కంపెనీ పాటించివున్నది.
బి) నిబంధనలను పాటించినంత మాత్రాన, డిపాజిట్లు తిరిగి చెల్లింపు రిజర్వుబ్యాంక్ అఫ్ ఇండియాచే గ్యారంటీ యివ్వబడివున్నట్లు భావించరాదు.
సి) కంపెనీచే అంగీకరించబడిన డిపాజిట్లు హామీలేనివిగా వుండి, అవి యితర హామీలేని అప్పులతో సమాన అర్హత కల్గివుంటాయి.

20 అక్టోబర్ 1988నాడు ఈ ప్రకటనను ఆమోదించిన కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అనుమతి మరియు సంతకముతో ఈ ప్రకటన జారీచేయబడినది. ఈ ప్రకటనలోని ఏ విషయాలు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంగళూరువారు పాటించవలసినవి, నియమనిబంధనలలోగాని మరియు కంపెనీస్ చట్టం లోగాని పేర్కొనబడలేదో, అటువంటి ప్రమాణాలు పాటించబడ్డాయని ఇందు మూలంగా ధృవీకరించడమైనది.

స్థలం : హైదరాబాద్,
తేది 20 నవంబర్ 88

బోర్డు తరఫున
లీఫిన్ ఇండియా లిమిటెడ్
డి. రవిశంకర్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్.

దక్షిణ రైల్వే

ప్రజలకు హెచ్చరిక

ప్రకటన

25 కె.వి. ఏ.సి. తీగలలో విద్యుత్ ప్రసారణ కారణంగా రెవల్ క్రాసింగుల హైట్ గేజెస్ వద్ద రోడ్డు ప్రయాణీకులకు హెచ్చరిక.

దక్షిణ రైల్వేలో (1) తోలారపేట-తంగోడ (2) నేలం-మెట్టూరు డామ్ మరియు (3) తోలారపేట-బెంగుళూరు సెక్షన్లలో 25కె.వి.ఎ.సి. ట్రాక్షన్ ప్రవేశపెట్టిన సందర్భంగా పై సెక్షన్లలోని అన్ని రెవల్ క్రాసింగ్‌లవద్ద 4.67 మీటర్ల (15అ. 4అం.) నిర్దిష్టమైన ఎత్తులో రోడ్డుకు ఇరువైపుల హైట్ గేజెస్ నెలకొల్పబడినవి. వీనివలన విద్యుత్ ప్రసారణం తీగలతగలని ప్రమాదం జరుగకుండా ఎత్తు లోడ్లు వేసుకొని వెళ్ళే వాహనాలనులివరించ వీలవుతుంది. పై తెలిపిన ఎత్తును ప్రజలు గమనించి తమ తమ వాహనాలపై వెళుతూ రోడ్ దాటేటప్పుడు, హైట్ గేజెస్‌కు తగలకుండా వుంచే విధంగా తగు జాగ్రత్త వహించవలసిందిగా హెచ్చరించడమైనది. ఈ హెచ్చరికను కారకు చేయకుండా ప్రమాదాలకు గురి అయినవారు రైల్వే లక్ష్యపెట్టే బాధ్యత వహించరు.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్
రైల్వే ఎలక్ట్రిఫికేషన్, మద్రాస్.

Pub. 4/I/A/12/529/dt. 11-11.88.

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్
విశాఖపట్నం

ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్

No. BT/REV/634/dt. -11-1988

టెండరు నోటీసు

"Lifting and Packing of Loop line Around OHC" పనికి తేది 7-12-1988 మ.2.00గంటలవరకు అనుభవంగల కంట్రాక్టర్లనుండి క్లోజ్డ్ ఫారములో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

1. అంచనా విలువ : రు. 165484-00
2. ధరావతు సొమ్ము డిపాజిట్: రు. 4137-00(Allocation: 689)
3. టెండరు పేపర్లగారడు అభ్యర్థనలు స్వీకరించు ఆఖరు తేది : 28-11-1988
4. టెండరు పేపర్లు జారీచేయు ఆఖరు తేది : 5-12-1988
5. టెండరు తెరచు తేది, సమయం : 7-12-1988 మ.2-05తర్వాత
6. అర్హత : పోర్టుట్రస్ట్‌లో క్లాస్ I కంట్రాక్టరుగా నమోదయినవారు మరియు అటువంటి పనుల నిర్వహణ/నిర్మాణములో అనుభవముగలవారు.
7. టెండరు పేపర్ల వెల : రు. 75/-
8. పోస్టుద్వారా టెండరు పేపర్ల వెల : రు. 75/-+రు. 10/-
9. చెల్లింపు పద్ధతి : Remittance to FA & CAO/VPT (Alloc : 385) { నగదు లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా (చెక్కులు మరియు పోస్టలు ఆర్డర్లు అంగీకరించబడవు.)

టెండర్ నగదు రసీదు/డిమాండు డ్రాఫ్టును టెండరు ఫారం సరఫరా కోసం దాఖలు చేసుకొనాలి.

టెండర్లు యిటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్, సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు యిటువంటి పనులలో పూర్వానుభవం తెలియజేసే సర్టిఫికేట్‌లను వసూలిన నిమిత్త దాఖలు చేయాలి.

ధరావతు మొత్తాన్ని (క్యాష్ రసీదు/డి.డి.ని) వేరే ఒక కవరులో వుంచి దానిని టెండరు పేపర్లలో తప్పనిసరిగా జతపర్చి సీల్డు కవరులో అందజేయాలి.

చీఫ్ ఇంజనీర్‌వారి నిర్ణయంప్రకారం టెండరు పేపర్లు జారీచేయబడును.

(సం.) పి. యస్. రావు,
చీఫ్ ఇంజనీర్,
విశాఖపట్నం పోర్టు ట్రస్ట్.

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ విభవనామ సం. కార్తీక మాసం, ఆదివారం, శు. ఏకాదశి.

1988 వ సం. నవంబరు 20: ఆదివారం శు. ఏకాదశి ఉ. 7-18 ద్వాదశి: తె. 4.42, ఉత్తరాభాద్ర ఉ. 7.59, రేవతి తె. 6.06 వర్జ్యం: సా. 7.03 మొ॥ 8-31 వరకు

1988 వ సం॥ నవంబరు 21: సోమవారం. శు. త్రయోదశి రా. 2.06 అశ్వని, తె. 4.13, వర్జ్యం: రా. 12.32 మొదలు 2.00 వరకు

మేషం: శుభదాయకదినం, ఉత్తమ ఫలదాయకం. విశ్రాంతికి అవకరదినం, బంధుమిత్ర సమాగమం, వ్యాపారం మెరుగయ్యేమార్గం చిక్కుటచే ఆనందం.

వృషభం: సదాగౌరవమున్నది. పత్రికారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది, రాజకీయాందు అనుకూలం, కుటుంబానందమున్నది. గ్రహించండి.

మిధునం: శ్రమపడుతగిన ఫలితమున్నది. సాహిత్యరంగానుభవం గలవారికి సదవకాశాలు లభ్యమవుతాయి. చిత్రరంగానుభవం గలవారికి అనుకూలం.

కర్కాటకం: సుఖంగా ఒకానొక వ్యవహారం సానుకూలమవుతుంది. "కోర్టు" వ్యవహారం ఉంటే అనుకూలం. రాజకీయంగా కొందరకు అనుకూలం.

సింహం: శుభదాయకదినం. ముందు మీదుమీదుంచిన రీతిగానే ఒకానొక వ్యవహారం సానుకూలం అవుతుంది. రాజకీయంగా అనుకూలదినం.

కన్య: వ్యాపారనిమిత్తమో, వ్యవహార నిమిత్తమో ప్రయాణించక తప్పదు, మీదిదాయింట్ వ్యాపారమయితే కొంతశ్రమకలదే, ధనలాభం ఏమాత్రంకాదు.

తుల: రాజకీయంగా మీఎత్తులు సాగివస్తాయి. సభాగౌరవం, పత్రికాగౌరవాదులకు ఏ మాత్రం లోటురాదు. కుటుంబానందానికి లోటులేదు.

వృశ్చికం: ఉత్తరాల మూలంగా పలువిషయాలు గ్రహిస్తారు. అందు మూలాన వ్యాపారం సాగించవలసి వస్తుంది, కళాసాహిత్యరంగాన ప్రసిద్ధి యున్నది.

ధనుస్సు: ఆదాయానికి ఏలోటు లేదు. అప్పులు వసూలగుటకు ఆస్కారం. అనందదాయకదినం, సుఖసుందరంగా ఒకానొక వ్యవహారం సానుకూలం.

మకరం: రాజకీయవాదులకు అనుకూలమయం. కళాసాహిత్యరంగాను కూలతయున్నది. కొన్ని సదవకాశాలు లభ్యమవుతాయి.

కుంభం: వృత్తియందు వికాసం, ఉద్యోగార్థుల్ల అనుకూలం, కృషియందు రాణింపు, ఆదాయమందుపెంపు అనుకూల వాతావరణం.

మీనం: అనవసరగౌరవలు రేకెత్తవచ్చు. ఆదాపునకు వెళ్ళకండి. మానసికాందోళనం లోనుండవచ్చు. ఆర్థికవ్యయం మితిమీరినంగా భావించండి.

—విద్వాన్ కోలా సత్యనారాయణశాస్త్రి

ఎటూ తేల్చని ఎన్నికలు

పదకొండు సంవత్సరాల తర్వాత పార్టీ ప్రాతిపదికపై పాకిస్తాన్‌లో ఎన్నికలు జరగడం, అవి కూడా ఎంతో ప్రశాంతంగా, హుందాగా జరగడం హర్షించదగిన విషయం. సైనిక నియంతల పాలన నుంచి విముక్తి పొంది ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛా వాయువులు పీల్చాలని ఆక్కడి పౌరులు ఎంతగానో తహ తహ చెందుతూ వచ్చారు. జనరల్ జియా జీవించి వున్నంతకాలం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం మళ్లీ బ్రతికి బట్ట కడుతుందనే ఆశలు ఎవరికీ లేవు. జియా విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత ఆయన స్థానంలో అధ్యక్ష పదవిని అధిష్ఠించిన శ్రీ ఘులాం ఇసాక్‌ఖాన్, ఆయనకు మద్దతుగా వున్న సైన్యాధికారులు కొంత ఉదార వైఖరిని అవలంభించడం వల్ల, సైనిక పాలన కొనసాగించే వాంఛ లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసి, ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అనుకూలంగా క్రమబద్ధంగా ఎన్నికలు జరిపించాలని తీసుకున్న నిర్ణయం వల్ల ఈ ఎన్నికలు సాధ్యిగా ఆంధ్రికీ సంతృప్తి కలిగించే విధంగా జరిగిపోయాయి. అధికార పక్షం రిగ్గింగ్‌కు పాల్పడుచున్న ఆరోపణలు స్వల్పమాత్రంగా వినిపించినా మొత్తం మీద అంతగా నిరసన ధ్వనులు వినిపించలేదు. పోతే ఈ ఎన్నికల్లో మొత్తం వోటర్లలో 50 శాతానికి కొద్దిగా ఎక్కువగా మాత్రమే వోటు వేశారన్న విషయం గమనించదగింది. వోటర్లకు గుర్తింపు కార్డుల పద్ధతి ప్రవేశపెట్టడం వల్ల, ఈ గుర్తింపు కార్డులు అందక చాలామంది వోటింగ్‌లో పాల్గొనలేక పోయారని చెప్పబడుతోంది. ఇలాంటి పొరపాట్లు క్రమంగా సర్దుబాటు కాగలవని ఆశించాలి.

పోతే ఈ ఎన్నికల్లో ఏ పార్టీ కూడా ప్రభుత్వ స్థాపనకు అనువైన విస్పష్ట మెజారిటీని సంపాదించుకోలేక పోవడం వల్ల తాత్కాలికంగా నయినా సరిస్థితిలో కొంత అస్థిరత ఏర్పడిందని అంగీకరించక తప్పదు. కీ. శే. భుట్టో కుమార్తె బెనజీర్ భుట్టో నాయకత్వం వహిస్తున్న పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ కొత్త నేషనల్ అసెంబ్లీలోని మొత్తం 204 ముస్లిం స్థానాలలో 92 సీట్లు గెలుచుకొనగలిగినప్పటికీ తాను స్వంతంగా ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన స్థానాలు సంపాదించుకోలేక పోయింది. మరో పది సీట్లు కైవసం చేసుకొనగలిగి ఉంటే 'సింపుల్ మెజారిటీ'ని సంపాదించగలిగి వుండేది. అగ్గునా కొత్తగా ఎన్నికయిన నేషనల్ అసెంబ్లీ సభ్యుల ద్వారా మరో 20 మహిళా సభ్యుల స్థానాలకు జరిగే పరోక్ష ఉప ఎన్నికల్లో తాము మెజారిటీ సీట్లు సంపాదించుకోగలమని బెనజీర్ భుట్టో ధీమాతో వున్నారు. 8 స్థానాలు పొందిన జమాయత్ ఇస్లామీ, 3 స్థానాలు సాధించుకొన్న అవామీ నేషనల్ పార్టీల మద్దతు కూడా ఆమెకు వుంది. ఈ ధైర్యంతోనే ప్రభుత్వ స్థాపనకు తనను ఆహ్వానించవలసినదిగా ఆమె పాక్ అధ్యక్షుని కోరారు.

అయితే అసెంబ్లీకి ఎన్నికయిన 40 మంది ఇండిపెండెంట్ల పాత్ర కీలకమయినదని ఇక్కడ గుర్తుంచుకోవాలి. ఇస్లామిక్ జమ్ హూరి ఇత్తెహాద్ (ఐ. జె. ఐ) తరఫున అధికార యంత్రాంగం ఎంతగా ప్రచారం చేసినా 53 స్థానాలకు మించి ఈ పార్టీ గెలుచుకోలేక పోయింది. మాజీ ప్రధాని జునెజో, ఎయిర్ ఛీఫ్ మార్షల్ అస్గర్‌ఖాన్, తిక్కాఖాన్ వంటి హేమాహేమీలు ఈ ఎన్నికల్లో మట్టి కరిచారు. ఈ పరిస్థితుల్లో ప్రజలలో బాగా ప్రచారం కలిగివున్న బెనజీర్‌భుట్టోను ప్రభుత్వ స్థాపనకు ఆహ్వానించే అవకాశాలు హెచ్చుగానే కనిపిస్తున్నాయి. అయితే కొత్త ప్రధాని ఎవరయినా సైన్యాధికారులతో సఖ్యతను ప్రదర్శిస్తూ, ముఖ్యంగా రక్షణ, విదేశ వ్యవహారాల వంటి వాటిలో పరస్పరం సంప్రదించుకొని వ్యవహరించాల్సి వుంటుందని, పైగా అమెరికా పట్ల మొగ్గు చూపే ధోరణిని ప్రదర్శించాల్సి వుంటుందన్నది ముఖ్యంగా గమనించాల్సిన విషయం. ఈ విషయంలో బెనజీర్ ముందే జాగ్రత్తపడి ఒక అవగాహన కుదుర్చుకున్నారని వార్తలు వస్తున్నాయి కనుక ఆమె పాకిస్తాన్ భావి ప్రధాని కావడానికి పెద్దగా అవరోధాలు ఏర్పడబోవని ఆశించవచ్చు.

ఘర్షణ తగదు

రాష్ట్రాలలో పరిపాలన సజావుగా సాఫీగా జరగాలంటే రాష్ట్రపతి ప్రతినిధులుగా నియమితులైన గవర్నర్లకు, రాష్ట్ర ముఖ్యమంత్రులకు మధ్య సయోధ్య, సత్సంబంధాలు అవసరం. రాజ్యాంగపరిధులకు లోబడి వ్యవహరిస్తూ పరస్పరం గౌరవ మర్యాదలు పాటించడం కూడా ముఖ్యమే.

ఇటీవల కాలంలో కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలలో కూడా గవర్నర్లకు, ముఖ్యమంత్రులకు పడటంలేదని వార్తలు తెలుపుతున్నాయి. గవర్నర్లు తమకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రులు అంటున్నారు. ముఖ్యమంత్రులు తమను చూడవలసిన రీతిలో చూడటంలేదని, ఒకవిధంగా అవమానిస్తున్నారనే అభిప్రాయాలను గవర్నర్లు వెల్లడిస్తున్నారు. ఇందుకు ఉదాహరణలుగా ఒరిస్సా, బీహారు వ్యవహారాలను తీసుకోవచ్చు. ఒరిస్సా గవర్నర్ శ్రీ. బిషంబర్‌నాథ్ పాండే హఠాత్తుగా రాజీనామా యిచ్చేశారు. పోతే బీహారు గవర్నరు శ్రీ గోవిందనారాయణ్ సింగ్ ముఖ్యమంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ తన నేదో అవమానించారనే భావంతో పదవికి రాజీనామా యివ్వడానికి ఢిల్లీకి సయితం వచ్చారు.

కాంగ్రెసేతర పార్టీలు అధికారంలో వున్న కొన్ని రాష్ట్రాలలో కూడా ఈ సంబంధాల ఎరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. గవర్నర్లు కేంద్రప్రభుత్వం ఏజెంట్లని, తమపై వేగు చర్యలు జరుపుతున్నారని ముఖ్యమంత్రులు ఆరోపిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థనే రద్దు చేయాలన్నవారున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కర్షకపరిషత్ సవరణ బిల్లును ప్రభుత్వం రెండుమార్లు రెండుసార్లు సమర్పించింది. ఆమె ఒకసారి తిప్పిపంపారు. చివరికి ఆమోదించారు. లోకాయుక్త నియామకం విషయంలో కూడా గవర్నరుకు, ముఖ్యమంత్రికి మధ్య భేదాభిప్రాయాలున్నట్లు వార్తల వల్ల తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో స్థూలంగా చూస్తే కొన్ని రాష్ట్రాలలో గవర్నర్లకు ముఖ్యమంత్రులకు మధ్య సత్సంబంధాలు, సదవగాహన లేవన్నది స్పష్టమవుతున్నది. ఇందుకు కారణం ముఖ్యమంత్రులుగా లేదా కేంద్రంలో మంత్రులుగా ఒకప్పుడు పని చేసినవారిని సంతృప్తిపరచే కోసం గవర్నర్లుగా నియమించడం కావచ్చు. పదవులలోని వారిమధ్య వ్యక్తిగతస్థాయిలో రాగద్వేషాలూ కారణం కావచ్చు. గనుక రాష్ట్రాలలో పరిపాలన సజావుగా జరగాలంటే పార్టీ విధేయతలకు, రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేవారిని, రాజ్యాంగ విషయాలలో నిపుణులైనవారిని గవర్నర్లుగా నియమించడం, ముఖ్యమంత్రులు కూడా గవర్నర్లకు సముచిత గౌరవ మర్యాదలు చూపడం అవసరం.

ఒరులేయవి యొనరించిన నపరాధ పరాయణము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938–1972

ప్రాచీన గ్రంథాల పరిరక్షణకై సాంకేతిక మహాయజ్ఞం

ప్రపంచవ్యాప్తంగా వున్న అసంఖ్యాక గ్రంథాలయాలు ప్రతి ఏటా లక్షలాది గ్రంథాలను, పత్రికలను, ఇతర రకాల ముద్రిత సమాచారాన్ని సేకరిస్తుంటాయి. ఇలా సేకరించే గ్రంథాలు మ్యూజియాలయం (ప్రింటింగ్ ప్రెస్) ఆవిర్భావానంతరం ప్రాపంచిక విషయాలను పదునుగా నమోదుచేస్తూ వచ్చిన అసంఖ్యాక గ్రంథాలకు జత గూడుతుంటాయి. వాస్తవానికి నేడు ప్రపంచ సాంస్కృతిక వారసత్వంలో అధికభాగం గ్రంథాలయాలు, పురావస్తు ప్రదర్శన శాలలోని అసంఖ్యాక గ్రంథాలు, ప్రదర్శితాంశాలలోనిక్షిప్తమై వున్నవి.

అయితే దురదృష్టవశాత్తు ఈ గ్రంథాలలో అధికభాగం వాటికి అవసరమైన ప్రత్యేక శ్రద్ధను పొందలేక పోతున్నాయి. నెక్కు గ్రంథాలయాలలో లక్షలాది గ్రంథాలు అడ్డదైన పత్రాలు, మూల పత్రాలపుటలు చిన్నాభిన్నంగా చిరిగిపోతూ వాటితోపాటు చారిత్రక సమాచార భాగాలను కూడా కనుమరుగు చేసేస్తున్నాయి.

కాంగ్రెస్ గడిచేకొద్దీ కాగితం సహజంగానే పెళుసెక్కిపోతుంది. అయితే కాగితంలో అమ్లం వున్నప్పుడు అగ్గిరం క్షీణింపు మరింత ఎక్కువస్థాయిలో వుంటుంది. కాగితాలు పెళుసెక్కిపాతై పోయే లక్షణంవల్ల ఎంతో విలువైన, మళ్ళీఎన్నటికీ సకలు తియ్యడం సాధ్యంకాని పుటలు ధ్వంసమైపోతున్నాయి. వాషింగ్టన్ నగరంలోని అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్‌లో గం కోటి 40లక్షల గ్రంథాలలో 30 లక్షల గ్రంథాలు ఇప్పుడు ఇటువంటి క్షీణదశలోనే వున్నాయి. ఈ గ్రంథాల పుటలను ఒకటికంటె ఎక్కువగా పుడతలు పేస్తే అవిలద్దాం మా దిరిగా "పగిలిపోయేటట్టుగా" వున్నాయి!

ఎంతో విలువైన పుస్తక సమాచారానికి ఈ విలువైన సంపదను నివారించేందుకై "అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్" ఒక పరిరక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం రెండు లక్ష్యాలతో కొనసాగుతుంది. కాగితంలోని అమ్లాన్ని తొలగించడం ద్వారా దాని పెళుసుదనాన్ని నిరోధించడం ఒక లక్ష్యమైతే, ఇక రెండవలక్ష్యం-పూర్తిగా పాతై పోయిన పత్రాలపుటలోని సమాచారాన్ని "మైక్రోఫిల్మ్" మీదికి ఎక్కించడం!

ఈ కార్యక్రమంనిమిత్తంలైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వాషింగ్టన్ నగరం సమీపంలో క్రొత్తగా ఒక "డిఎసిడిఫికేషన్" ప్లాంట్" నిర్మితమవుతున్నది. 1991లో ఈ ప్లాంట్ పని ప్రారంభమయ్యాక ఇది ఏటా 10లక్షల పుస్తకాలను "ట్రీట్" చేసి వాటి కాగితాలలోని ఆమ్లాన్ని తొలగించగలుగుతుంది.

ఇలా పుండగా ఈపుస్తక పరిరక్షణ కృషికి పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక సంస్థలు కూడా తమవంతు తోడ్పాటునుఅందజేస్తున్నాయి. "ఎన్సాన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్" పెన్సిల్వేనియాలో ఒక "మైక్రోఫిల్మింగ్ సెంటర్"కి ఆర్థికసహాయం చేసింది. ఈ "సెంటర్" నుంచి "రీసెర్చ్ లైబ్రరీ"లకు ఉన్నత ప్రమాణాలతో కూడుకొనిఉండే "మైక్రోఫిల్మింగ్ సర్వీసు"లు సత్వరం లభిస్తుంటాయి. ప్రిన్స్‌టన్ యూనివర్శిటీలో ఛారీ స్థాయిలో గం మిడిల్ ఈస్టర్న్ వ్రాతపటులను నుమారు 12వేల ఫిలింరీళ్ళ మీదికి ఎక్కించడానికి ఈ "మైక్రో ఫిల్మింగ్ సెంటర్"ని వినియోగించుకుంటున్నారు. కాగా మైక్రోఫిల్మింగ్, డిఎసిడిఫికేషన్ ప్రక్రియలు ప్రాచీన గ్రంథ పరిరక్షణలో ఎంతగానో ఉపయోగపడినప్పటికీ... ఇవి మాత్రమే ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించజాలవు. కనుకనే "లైబ్రరీ వారు పత్రికలను "ఆప్టికల్ డిస్క్"ల మీదికి ఎక్కించే మరొక కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నారు. ఈ ప్రక్రియ వల్ల పత్రికలోని అక్షరాలు, చిత్రాలు "లేజర్" కిరణాల సహాయంతో ఎలక్ట్రానిక్స్ సంకేతాలుగామారి... పత్రికలోని సమాచారమంతటినీ 30 సెంటీమీటర్ల "డిస్క్"మీదికిఎక్కించగలుగుతుంది. ఈ "డిస్క్"ల ఒక్కో నైపుణ 5వేల పేజీల సమాచారాన్ని నిక్షిప్తంచేయవచ్చు! ఇలా ఈ "డిస్క్"ల మీదికి ఎక్కించని పత్రికలను మరొక పరికరంసహాయంతో మళ్ళీమామూలుగా చదువుకోవచ్చు! (యు ఎస్ ఐ ఎస్).



బుద్ధం శరణం గచ్ఛామి ... ఫోటో: గొల్లా దేవిడ్‌రాజు & రాంబాబు.

టీవీ సీరియల్

రావినూతల సువర్ణాకన్నన్

ఋణమనత్తరంగిణి

7. "ఓ! పుంది చిన్నప్పటి ఫోటో, అందులో నాకు మెళ్ళోగొలుసు వుంది. చేళ్ళకి పుంగరాలు వున్నాయి. మంచి బట్టలు వున్నాయి," గర్వంగా అన్నాడు మాధవ్.

"మరి గొలుసూ అవీ ఏవీ?"

"మా బామ్మరీది దాచింది."

"వేసుకురాక పోయావా?"

మాధవ్ మాట్లాడ లేదు. ఎందుకో దిగులుగా అయిపోయింది మొహం.

"ఏవిటిలా అయిపోయావ్?" ఆత్రుతగా అడిగింది యమున.

"మేం పుండేది గడిశకదా. తలుపుహూడా లేదు. అలాంటి ఇంట్లో పెడితే దొంగలు ఎత్తుకుపోతారని నా గొలుసూ, పుంగరాలూ, మా కోటయ్య మామ దగ్గర దాచింది. కాని అవి తీసుకోకుండానే వచ్చేశాయింది." వాడి గొంతులో దుఃఖం గరగర లాడింది.

"అయితే ఇప్పుడెలా?" కంగారుగా అన్నాడు సుందరం.

"కోటయ్య మామ పూర్వాన్నాడు. వచ్చాక నేనే అడిగి తీసుకుని మీకు తీసుకొచ్చి చూపిస్తాను" అన్నాడు మాధవ్.

"ఫోటో కూడా తీసుకురా!" అంది యమున.

"అలాగే."

"ఆ కోటయ్య మామ ఇవ్వకపోతే?" అనుమానంగా అన్నాడు సుందరం.

"ఎందుకిస్తాడు? ఎప్పుడడిగితే అప్పుడిచ్చేస్తానని చెప్పాడు మా బామ్మతో."

"అవును నిజమే మీ బామ్మ చెప్పింది. అందుకని ఆ నగలు తన పిల్లలకి పెట్టేసుకుని లేదు పొమ్మంటాడేమో? భయంగా అంది యమున.

మాధవ్ నవ్వాడు.

"అలా అనకు."

"ఎందుకనకూడదు?"

"మా బామ్మకి ప్రమాణం చేసి మరీ చెప్పాడు. ఎప్పుడడిగితే అప్పుడిస్తానని.

"ఒకవేళ మాట తప్పితే?" ఏదో ఆలోచిస్తూ అన్నాడు సుందరం.

"నేను పోలీసువాణ్ణా కదా! అప్పుడు అతన్ని తీసుకెళ్ళి జైల్లో పెడతాను"

"నిజమే. నువ్వు పోలీసువవుతానని చెప్పు! కచ్చితంగా ఇచ్చేస్తాడు" అంది యమున.

"కేసెళ్ళి బట్టలన్నీ తెచ్చేసుకో" అన్నాడు సుందరం.

"అలానే మా నాయర్‌మామ ఇంట్లో వున్నాయి బట్టలు, ఫొటో. మీరెప్పుడయినా ఎగ్జిబిషన్‌కెళ్ళారా?" అన్నాడు మాధవ్.

"ఓ! చాలా సార్లెళ్ళాం. మరి నువ్వో?"

"వెళ్ళాను. అక్కడే మా దమ్మ నాకు పాలో తీయించింది" గర్వంగా అన్నాడు మాధవ్.

వాళ్ళ మాటలు సినిమాల మీదికెళ్ళాయి. అప్పటి సర్కస్‌ల మీదికి, అలా చాలాసేపు మాట్లాడుతూనే వున్నారు.

"ఏవర్రా నిద్ర రావడం లేదా?" అంటూ వచ్చింది దుర్గ.

"కబుర్లు చెప్పుకుంటున్నాం" సీరియస్‌గా అంది యమున.

"ఇంక చాలు లేవండి ప్రక్కలేస్తాను" అంది దుర్గ.

"కాస్సేపాగి పడుకుంటాం మమ్మీ" అన్నాడు సుందరం బ్రతిమాలుపన్నట్టు

"ఇంకా ఏం మిగిలాయర్రా కబుర్లు?" నవ్వుతూ అంది దుర్గ.

"చాలావున్నాయి. మాధవ్ వాళ్ళ దమ్మచెప్పిన కథలన్నీ మాకుచెప్పాడు. అంతేకాదమ్మా! మాధవ్‌కి గొలుసు, పుంగరం కూడా వున్నాయిట! చూడు. నాకే లేవు" బుంగమూతి పెట్టింది యమున.

నవ్వింది దుర్గ.

"నువ్వు పెద్దయ్యాక చేయిస్తాను."

"నాకు?" అన్నాడు సుందరం.

ఇప్పుడు పగాళ్ళు కూడా మెళ్ళో నన్నని చైన్లు వేసుకోవడం అరమరాస్తూనే వున్నాడు.

"నీకూను. ముందు లేవండి" అంది దుర్గ.

వాళ్ళు లేవాడు అయిష్టంగానే,

పడుపుకున్న పుస్తకం మూసి వాళ్ళ దగ్గరికొచ్చాడు రామ్మూర్తి.

"ఎక్కడ పడుకోం నాన్నా?" అన్న యమున మాటలకి.

"ఇక్కడే పడుకోండి" అంటూ మాధవ్‌కి తోడన్నట్టు తన పిల్లలిద్దరికీ కూడా హాల్లోనే మంచాలు వేశాడు రామ్మూర్తి.

వాళ్ళ పూర్తిగా వెరిసి నక్షత్రాలు చైతన్యవంతాయి.

అందరూ పడుకుని నిద్రపోయాక—

"ఆ పనివాడి బయకెలా దెబ్బతిందండి?" ఆరాగా అడిగింది దుర్గ. వాడి గురించి పూర్తి చెప్పగా తెలుసుకుందామె.

రామ్మూర్తి మనసులోనూ అదే ఆలోచన మెదులుతోంది.

మళ్ళీ అడిగింది దుర్గ.

"అదే ఆలోచిస్తున్నాను దుర్గా! లోకం తెలియని పనివాడు, కష్టపడ్డమేకాదు అడుక్కు తినడం కూడా చేతకానివాడు. నాగులు తిరిగే ఈ ప్రపంచంలో ఒంటరిగా ఎలా బ్రతుకుతాడో అని నాకూ బాధగానే వుంది" అన్నాడు రామ్మూర్తి ధీరముగా నిట్టూరుస్తూ.

"మనమూ అంతంత మాత్రపు వాళ్ళమే, వాడిని వుంచుకొనిమాత్రం మనమేం చేయగలం!"

[సంకాపుంది]

మీకు తెలుసా? — వాసు

ఒలింపిక్ క్రీడల సందర్భంగా సియోల్ లో జరిపిన క్రీడాకారులు ప్రేక్షకులు మర్చిపోయిన వస్తువులను తిరిగి తీసుకు వెళ్ళకపోతే 500 వరకు తేలింది.

ఆ వస్తువుల్లో కంప్యూటర్లు టెలివిజన్లు, వి.సి.ఆర్లు కెమేరాలు, గడియారాలు బూట్లు, పాస్‌పోర్టులు కళ్ళద్దాలు కాస్మెటిక్స్ వున్నాయట

సూక్తిముక్తావళి

ఆశయా కిమివనక్రియతే (రామాయణమ్)

ఆశ చేత మానవుడు చేయుపనియేది. అనగా ఏ పనినయినా చేస్తాడు అనే అనుకోవాలి. కొందరు మహాత్ములను ఈ విషయంలో మినహాయించవచ్చు అంటే వారికి ఆశయే ఉండకపోవచ్చు.

మహాభారతం

సంస్కృతమూలం: వేదవ్యాస మహర్షి
తెనుగుసేత: రాంపల్లి శ్రీరామచంద్రమూర్తి

తృతీయాధ్యాయము (పౌష పర్వము)

[గత సంచిక తరువాయి]

గద్య— భగవన్నేర దడ్డానదన్న న శేషము పాహ్యారం కారంతర్ క్షేమమే ధవస్తం నధలేయమస్థ ఇతి తమ్ముత్తం కః ప్రత్యువాద 120

భా: తల వెంట్రుక పడిన, చల్లారిన యన్నము అడ్డానము చేర నీకడకు తీసికొని రాబడినది. జరిగిన యపరాధమును క్షమింపవేడుచున్నాను. కాని నేను గ్రుడ్డివాడను కాకుండ నా యపరాధమును మన్నించి కాపాడ వేడుచున్నాను. పాప్యుని ప్రార్థన నంగీకరించి యుత్తంకుడిట్లు రాజుతో పలికెను.

విశే- అడ్డ నకుపెట్టు భోజనమున వెంట్రుక, పడుగు మున్నగునవి పడిన అందర్వము వచ్చును.

గద్య— నస్యుషా ప్రలీమి॥ భూత్వార్వ మన్దోనది రాదనన్దో ధవివ్య సీ॥ మమాపిశాపో॥ కవతాదర్తోన ధవేతి 121

భా: రాజా! నా నోట యసత్యము వెలువడదు. కావున నీ వంపుడవద్యి దవు కాని యదిరకాంక్షలోనే ఉంధర్వము తొలగగలదు, నాకిచ్చిన శాపముకూడ తొలగింపుము.

గద్య— తం పాప్యః ప్రత్యువాచన చాహం శక్తః దాపంప్రత్యాదాపం॥ నహిమే మన్యురద్యాప్యనశమం గచ్ఛతి, కింనైతత్ ధవతా నజ్ఞాయతేయాధా. 122

భా: ఉత్తంకునకు పాప్యుడిట్లు సమాధానమిచ్చెను. నాకు శాపము మరలించు శక్తిలేదు. నా యాగ్రహమింకను శాంతించలేదు, నీకీ విషయము తెలియదా? ఏదనగా

శ్లో॥ నవనీతం హృదయం బ్రాహ్మణస్య
వాచిక్షురోనిహితస్తీక్ష్ణ ధారః
తదుభయమే తద్విపరీతం క్షత్రియస్య
వాఙ్నవనీతం హృదయం తీక్ష్ణధారం 123

భా: నిండు మనంబు నవ్య నవనీతము వలెను పలుకు ఇతి పదునైన కత్తియుండవలెను బ్రాహ్మణునకుండును క్షత్రియుని యందీ రెండును విపరీతమునా నుండును. అనగా క్షత్రియుని పలుకు నవ్య నవనీతమువలె మృదువుగా నుండును కాని హృదయము వజ్రమువలె కఠినముగా నుండును అని.

గద్య— తదేవంగతే నశక్తోహం తీక్ష్ణహృదయత్వాత్ తం శాపమన్యథా కర్తుం గమ్యతామితి. తమ్ముత్తంకః ప్రత్యువాచ భవతాహమన్నస్యా శుచి భావ మాలక్ష్య ప్రత్యాన్ను నీతః ప్రాక్పతేతిహితం 124

గద్య—. యస్మాదదుష్ట మన్నందూషయసి తస్మాదనవద్యో భవివ్య సీతి॥ దుష్టేదాన్నే నైవమనాపో భవివ్య తీతి 125

భా: తీవ్రమైన (కఠినమైన) హృదయము కలవాడ నగుటవలన శాపము పరిహరించు శక్తి నాకు లేదు. కాన నీవు వెళ్ళుము అని పలికిన పాప్యుని పలుకులాలకించి యుత్తంకుడు రాజా! నీవు అన్నము పవిత్రమైనదిగా నిర్ధారణ చేసికొని నన్ను క్షమింపుమని వినయ విధేయతలతో అర్థించితివి. కాని మొదట మాత్రము పవిత్రాన్నమున పవిత్రమైనదిగా పేర్కొన్నావు కావున సంతానము లేనివాడవు కాగలవని శపించి తడవాత నేను చెప్పినట్లన్న మపవిత్రమైన దేయని నిందించ బడినందున సంతానము లేని వాడవగుదువు గాకయని నీవునాకిచ్చిన శాపము నెరవేరదు అని వివరించెను.

[సశేషం]

ఒకరి మీద ఒకరు!

కేంద్ర మంత్రి శ్రీ సంతోష్ మోహన్ దేవ్‌కి (బొమ్మలో ఉన్నవారు) మరో కేంద్ర మంత్రి శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ అంటే ఏ మాత్రం పడడం లేదట. పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా శ్రీ మున్షీని తొలగించడం పట్ల ఈయన మహాసంతోషంగా ఉన్నారట.

అల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్‌కి ఉపాధ్యక్షుడిగా ఉన్న శ్రీ మున్షీ అధ్యక్ష పదవి కోసం అంగలు చాస్తున్నారట. ఇది శ్రీ దేవ్‌కి ఏ మాత్రం ఇష్టం లేదట. తామే ఆ అధ్యక్ష పదవిని పొందాలని ఈయన తాపత్రయమట. ఢిల్లీ ఫుట్‌బాల్ అసోసియేషన్ స్టేట్ కోసం ఈయన ఎంతో కృషి చేసారట. అంతేకాదు రు. 20 లక్షల దాకా పోగు చేసి కూడా ఇచ్చారట. పోతే శ్రీ మున్షీ మాత్రం సహాయం చేస్తామని చెప్పి దాట వేసారట.

పశ్చిమ బెంగాల్‌లో ఉద్దండులని పిలువబడుతున్న కాంగ్రెస్ నాయకులైన శ్రీ ఘనీఖాన్ చౌదురి, శ్రీ ప్రణబ్ ముఖర్జీ వంటి వారితో శ్రీ దేవ్ సన్నిహితంగా ఉంటూ కాంగ్రెస్ (ఐ) కి సేవ చేయడమే తమ ధ్యేయమని చెబుతూ అటు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ మన్ననలు పొందుతూ ఇటు ప్రత్యర్థి శ్రీ మున్షీని చితుకు చేస్తున్నారట.

ఇదంతా చూచి ఒళ్ళు మండి పోయిన శ్రీ మున్షీ శ్రీ దేవ్ అలహాబాద్ పార్లమెంట్ ఉప ఎన్నికప్పుడు రు. కోటి దాకా స్వాహా చేసారని ఆరోపిస్తున్నారట. దానికి శ్రీ దేవ్ సమాధానంగా మరైతే ఆయనెంత స్వాహా చేసినట్లో? అని వ్యంగ్యంగా అంటున్నారట.

ఇంతకూ ఇద్దరూ స్వాహా ప్రియులేనా అని!

—నేస్తం

లేఖలు

బస్సు చార్జీలను తగ్గించండి

అయ్యా, ఇటీవల మనరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థవాడు బస్సు చార్జీలను పెంచినాడు. బస్సుచార్జీలుపెంచి నిరుపేదలకు మరింత భారము కలుగచేస్తున్నాడు. అర్టీసి వాడు దు 20కోట్లు లాభము ఆర్జించినా ఈ చార్జీల పెరుగుదల ఎందుకు! ఎవరికొరకు అని ప్రజలు భావిస్తున్నారు. ఆర్.టి.సి. బస్సు చార్జీలను తగ్గించాలని మనవి చేసుకుంటున్నాను.

మల్లిడి గంగిరెడ్డి, గోర్ నెం6.23, కొంపదుర్తి.

సంతెన అధ్వాన్నస్థితి

అయ్యా, మండల కేంద్రమైన దివ్వాయిలపాడు అనే గ్రామము దగ్గరి వంతెన పరిస్థితి చాలాఅసహ్యముగా ఉన్నది. చుట్టుప్రక్కల యుండే కర్రీదులేవు. పెద్దగా వర్షము పడినపుడు కాలువ పెద్దగావచ్చి, రోడ్డుపైనుంచి వెళ్ళుతుంది. అరగంటవరకు బస్సులు, సైకిళ్లు ఆగిట్రాఫికానిలిచిపోతుంది. రాత్రులందు చీకటిలో వచ్చినప్పుడు ప్రమాదం కూడ సంభవించవచ్చును. ఎందుకంటే రోడ్డు చాలాఇరుకైనది. కాబట్టి ఈ విషయమును ప్రభుత్వము దృష్టిలోనికి తీసుకొని మరమ్మతులు చేయిస్తారని కోరుచున్నాను.

ఎస్.కె, పకీర్‌సాహెబ్, తంగెళ్ళగూడెం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన

ప్రత్యేక తహసిల్దారు ఎల్.ఎ.ఎస్.సి. కో. లిమిటెడ్ కార్యాలయం, గోదావరి ఖని

1894 భూసేకరణ చట్టం 1లోని సెక్షన్ 4(1) క్రింద ముసాయిదా నోటిఫికేషన్

No. B/27/88
గవర్నమెంటు నెం, 649 తేది : 12-10-88

కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, జల్లారం గ్రామంలో యీ క్రింది షెడ్యూలు నందు తెలిపిన భూమి ప్రజాహిత కార్యాలకు అనగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, గోదావరిఖని వారి 8A ఇన్‌క్లయిన్ డీపెనింగ్‌నకు అవసరమైవున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 (చట్టం XXXVIII ఆఫ్ 1923) భూసేకరణ చట్టం (సవరణ) ద్వారా సవరించిన విధంగా పుండే 1894 భూసేకరణ (1) చట్టంలోని 4(1) సెక్షన్ క్రింద యిందుకు సంబంధించిన వారందరికి తెలియజేయు నిమిత్తం, యిందుమూలంగా ప్రకటించడమైనది. పదకు చట్టంలోని సెక్షన్ 4(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకోవలసిందిగా ప్రత్యేక తహసిల్దారు, భూసేకరణ సింగరేణి, కాలరీస్ కంపెనీ లిమిటెడ్, గోదావరిఖని వారి నిమ్మందిని, మరియు పనివారిని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆదేశిస్తున్నారు.

ఈ పని విషయంలోని అత్యవసరాన్ని దృష్టిలో వుంచుకొని, పదకు చట్టంలోని సెక్షన్ 5-A లోని నిబంధనలు యీ పనికి వర్తించరాదని కూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 17వ సెక్షన్‌లోని 4వ సబ్-సెక్షన్ క్రింద సూచిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: కరీంనగర్ మండలము : రామగుండం గ్రామం : జల్లారం

భూమి వివరణ, మెట్ట/బంజరు ఇనాం లేదా పోరం బోరు సర్వే నంబరు లేదా సైమాష్ నం.	యజమాని పేరు లేదా ఆక్రమణదారు పేరు	సుమారుగా తీసుకోదలచిన విస్తీర్ణం (ప్రస్తుతం వున్న కట్టడాలు, బావులు, చెట్లు వగైరా వివరాలతో)
మాగాణి పట్టా 273	పట్టాదారు అనుభవదారు గొడిసెల ముత్తయ్య	2.28
,, ,, 274	పట్టాదారు అనుభవదారు రామగిరి లచ్చయ్య	2.27
మెట్ట ,, 275	పట్టాదారు అనుభవదారు గొడిసెల ముత్తయ్య	5.07
,, ,, 277	పట్టాదారు అనుభవదారు కర్రు నర్సయ్య	14.13
	మొత్తం	24.35

[సం] ఎల్.ఎ. అధికారి & ప్రత్యేక తహసిల్దారు ఎల్.ఎ. యూనిట్, ఎస్.సి. కోలిమి గోదావరిఖని | [సం] జాయింటు కలక్టరు కరీంనగర్ | [సం] ప్రభుత్వ కార్యదర్శి ఏ.పి. హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ తహసిల్దార్, ఎల్.ఎ,ఎస్,సి.కో,లి॥ గోదావరిఖని

డ్రాఫ్ట్ డిక్లరేషన్

No. B/2/88
జి.ఓ.ఆర్.టి. మెమో నం. 16279/Pr. 1-2/88-1 తేది 5-10-88

(భూసేకరణ చట్టము సెక్షన్ 6 క్రింద జారీ చేయబడిన డ్రాఫ్టు డిక్లరేషన్)

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 14.20 ఎకరాల విస్తీర్ణము గల భూమి ప్రజాహిత కార్యాలకు అనగా కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, జన్‌గాం గ్రామంలో ఎస్.సి.కో. లిమిటెడ్ గోదావరిఖనికి గోదావరిఖని సమీపంలోని గట్టు నిర్మాణం మరియు రోడ్డు నిర్మాణం నిమిత్తం అవసరమైవున్నందున భూసేకరణ చట్టములోని 3, 7, విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు భూసేకరణ అధికారి మరియు స్పెషల్ తహసిల్దారు (ఎల్.ఏ), ఎస్.సి.కో లిమిటెడ్, గోదావరిఖని వారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులు జారీచేయవలసిందిగా అదేశించడమైనదనీ ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు అదట్టంలోని 6వ విభాగము క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. భూసేకరణ చట్టంలోని 9(1) నందుగల నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట / వెంటనే పదకు భూమిని స్వాధీన పర్చుకోవలసిందిగాకూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 17వ సెక్షను 1వ సెక్షన్ క్రింద ఆదేశించారు. ఆ భూమి ప్లానును భూసేకరణ అధికారి మరియు స్పెషల్ తహసిల్దారు (ఎల్.ఏ), ఎస్. సి. కో. లిమిటెడ్ గోదావరిఖని వారి కార్యాలయములో వుంచడమయింది. దానిని కార్యాలయ పనివేళలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కరీంనగరము మండలం : రామగుండం గ్రామం : జన్‌గాం

భూమి వివరణ మెట్ట/బంజరు ఇనాం లేదా పోరం బోరు సర్వే నంబరు లేదా సైమాష్ నం.	యజమాని పేరు లేదా ఆక్రమణదారు పేరు	సుమారుగా తీసుకోదలచిన విస్తీర్ణం (ప్రస్తుతం వున్న కట్టడాలు చెట్లు వగైరా వివరాలతో)
మెట్టా 838/A	పట్టాదారు ఆక్రమణదారు కుర్రాబట్ల నర్సయ్య	5.36
,, 838/C	పట్టాదారు ఆక్రమణదారు తన్నీరాపు తన్నీల బుచ్చమ్మ	4.19
,, 839/A	పట్టాదారు ఆక్రమణదారు నడిపల్లి హనుమంతరావు, పీతాంబరరావు ఎస్. లక్ష్మణరావు	2.05
,, 861	పట్టాదారు ఆక్రమణదారు నడిపల్లి వెంకటేశ్వరరావు, మురళీధర రావు, సుధాకరరావు, శ్రీరామరావు	1.00
,, 862	పట్టాదారు ఆక్రమణదారు ఎస్. హనుమంతరావు, పీతాంబర్‌రావు ఎస్. లక్ష్మణరాణ	1.00
	మొత్తం	14.20

[ఎల్.ఏ. అధికారి & ప్రత్యేక తహసిల్దారు ఎల్.ఏ. యూనిట్, ఎస్.సి. కోలిమి గోదావరిఖని | [సం] జాయింట్ కలక్టరు కరీంనగర్ | [సం] ప్రభుత్వ కార్యదర్శి ఏ.పి. హైదరాబాద్

Printed and Published for Nageswara Rao, Estates Private Ltd Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29, Editor : C.V. Rajagopal Rao, [Hyderabad], Chief Editor: S. Radhakrishna, Phones: Business: 68092, Editorial: 68037

హరిజన ఓట్ల కోసం తె. దే., కాంగ్రెస్ పార్టీల సిగపట్లు

సూర్యాపేట, నవంబర్ 19 :

ఈ నెల 27న జరగనున్న సూర్యాపేట మునిసిపల్ చైర్మన్ ఉపఎన్నికల సందర్భంగా, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ ఎం. నరసింహులు సూర్యాపేటలో హరిజన వాడలో గురువారం స్వాతంత్రం ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఆటంకాలు కల్పించి అల్లరల్లోలం సృష్టించారని మంత్రి ఆరోపించారు. ఈ సహ పంక్తి భోజన కార్యక్రమాన్ని నిరోధించాలన్న దురుద్దేశ్యంతో రౌడీలను రెచ్చగొట్టి పంపించారని, కాంగ్రెస్ నాయకులు కవ్వింపు చర్యలకు పూనుకుంటే తాము సహించేది లేదని మంత్రి హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో ఏపార్టీ వారికైనా ఎక్కడైనా ఎన్నికల ప్రచారం చేసుకొనే హక్కు ఉంటుందని, ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కొర్రదన్య చర్యలకు దిగితే తాము చూస్తూ ఊరుకొనేదిలేదని మంత్రి హెచ్చరించారు. హరిజనవాడలో జరిగిన బహిరంగ సభలో మంత్రి శ్రీనర్సింహులు, రైతు సంఘం నాయకుడు శ్రీకుశలవ రెడ్డి తదితరులు ప్రసంగించారు

కాంగ్రెస్ నాయకుల ఖండన

హరిజనవాడలో మంత్రి శ్రీనర్సింహులు ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు అవరోధాలు కల్పించారన్న ఆరోపణను స్థానికకాంగ్రెస్ నాయకులు ఖండించారు.

హరిజనులలో తెలుగుదేశం పార్టీపట్ల విశ్వాసం సన్నగిల్లిందన్న వాస్తవం గుర్తించిన తె. దే అధిష్ఠాన వర్గం హరిజన వాడలో ఒక హరిజన మంత్రి చేత సహ పంక్తి భోజన కార్యక్రమం ఏర్పాటు చేసిందని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ విద్యాసాగర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీదామోదర్‌రెడ్డి విమర్శించారు. నిజంగా తె. దే నాయకులకు హరిజనుల పట్ల ప్రేమ ఉంటే సహ పంక్తి భోజనంలో ముఖ్యమంత్రిగారి అగ్ర పట్టాలు మంత్రులు కాని పాల్గొని ఉండవలసిందని వారు పేర్కొన్నారు. (సం)

నేవల్ సైన్స్ & టెక్నాలాజికల్ లేబోరేటరీ, భారతప్రభుత్వం, రక్షణ మంత్రిత్వశాఖ, విశాఖపట్నం-530027.

టెండర్ నెంబరు నం. NSTL/301/ST/88-89/WKSP/OT/07

"ప్లాస్మాఆర్క్ కట్టింగ్ మిషనును రెండేండ్ల నిర్వహణకు విడిగానూ లేదా సహా సరఫరా చేయుటకై డి.జి.ఎస్. & డి./మిలిటరీ మరియు ప్రభుత్వ డిపార్టుమెంటులలో నమోదైన సంస్థల నుండి సీలుచేసిన టెండర్లు డైరెక్టర్, ఎన్. ఎస్. టి. ఎల్. విశాఖపట్నం వారిచే కోరబడుచున్నవి.

ఆసక్తిగల టెండరుదారులు వివరాలతో గల టెండరు డాక్యుమెంట్లకై డైరెక్టర్, ఎన్.ఎస్.టి.ఎల్. పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాణి పేట బ్రాంచి, విశాఖపట్నంపై తీసికొన్న రూ. 20/-లకు డిమాండ్ డ్రాఫ్టును యీ క్రింది ప్రచురించిన తేదీ నుండి 20 రోజులలోగా పంపి పొందవచ్చును.

davp 686(329) 88

గ్రామ పంచాయితి కార్యాలయము. నార్సింగి మెదక్ జిల్లా

టెండరు ప్రకటన

నెం. 71/GPR/88 తేది 15.11.88

ఇందుమూలముగా సమస్త పరఫరాదారులకు తెలియజేయడ మేమనగా మా గ్రామ పంచాయితి అధికారి మెదక్ గారి సంజూరి ఉత్తర్వులను అనుసరించి ఈ క్రింద చూపబడిన పర్సెంటేజ్ సరఫరాచేయుటకు టెండర్లు కోరనైనది 1) స్టీలు టేబుల్ (2) స్టీలు టేబుల్ పెద్దవి (3) 'S' కుర్చీలు (4) తివాచి 5) స్టూల్స్ (6) అంబారా స్టీల్ 7) టేబుల్ క్లాత్

తేది 25-11-88 నాడు రూ. 250.00 ఇ.ఎం.డి. D.D. ద్వారా గాని, చలాన్ ద్వారా గాని. కార్యాలయంలోని చెల్లించి. టెండరును జత పరుచవలెను.

అదేరోజు సమయము 2.00గం. లోపల టెండర్లు సమర్పించవలెను. సాయంత్రము 3.00 గంటలకు టెండరుదారుల సమక్షమునగాని ఎవరు లేకున్నను టెండర్లు తెరువవలెను.

టెండర్లు అమోదించుటకు మరియు తిరస్కరించుటకు ఈ క్రింది సంతకముదారునకు అధికారము కల్గియుండును.

కార్యనిర్వాహణాధికారి
గ్రామపంచాయితి, నార్సింగి.

జిల్లా బి. జె. పి. ఇన్‌చార్జుల సమావేశం

హైదరాబాదు, నవంబర్ 19 :

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యనిర్వాహక ఇన్‌చార్జుల రాష్ట్రస్థాయి సమావేశం ఈ నెల 23న విశాఖపట్నం నగరంలో జరుగుతుందని రాష్ట్రీయ సమాచారశాఖకి బి. జె. పి. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు అధ్యక్షత వహిస్తారని, పార్టీ ఉపాధ్యక్షులు శ్రీయుతులు సుందర్‌సింగ్ భండారీ, జానాకృష్ణమూర్తి హాజరవుతున్నారని బి.జె.పి. పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.

రాష్ట్రంలో పార్టీని పటిష్టం చేయడానికి చేపట్టవలసిన అంశాలను ఈ సమావేశంలో చర్చిస్తారని బి.జె.పి ఈ ప్రకటనలో తెలిపింది.

దక్షిణ మధ్య రైల్వే

ఇంజనీరింగ్ డిపార్టుమెంటు, గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నం. 612 తేది 14-10-88నకు సవరణ

పై టెండరు నోటీసుకు సంబంధించి టెండరు ఫారములు తారీకు మరియు దరావత్తు సొమ్ము చెల్లింపుకునుల అఖరు తేదీని ఈ క్రింది విధంగా 12-11-88నకు బదులు 28-11-88గా చదువుకొనగోరడమైనది.

టెండరు ఫారములు 28-11-88 నాడు మ. 12 గంటల తర్వాత జారీ చేయబడవు. దరావత్తు సొమ్ము చెల్లింపుకు అఖరు తేదీ 28.11.88 నాడు మ. 3 గం. అంతేకాకుండా నోటీసులోని 3 & 4 పనులను పూర్తి చేయుటకై గడువును యింతకుముందు తెలిపినట్లు ఒక సంవత్సరంకాకుండా ఒక్కొక్క పనికి 4 నెలలు మాత్రమే అని చదువుకోవలెను.

ఇతర నిబంధనలలో మార్పులులేవు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్సు)
దక్షిణ మధ్య రైల్వే/గుంతకల్లు

PUB 537/88-89

APPSC

1987 క్యాటగిరి I B క్రిందకు వచ్చు పి.పి. సెక్రటేరియట్ నందు జూనియర్ స్టెనోల ఉద్యోగాలకు [డైరెక్టు] రిక్రూట్‌మెంటు

క్యాటగిరి I B పోస్టులకు 16-8-1987 నాడు జరిగిన పోటీ పరీక్షలలో ఫలితాలు యీ క్రింద యివ్వబడినవి. యీ క్రిందగల రిజిష్టరు నంబర్లు గల అభ్యర్థులను పరామర్శ రిక్రూట్‌మెంటు క్రింద ఏ.పి. సెక్రటేరియట్ సర్వీస్ 1987 నందు జూనియర్ స్టెనోగ్రాఫర్ ఉద్యోగాలలో నియామకానికి యీ క్రింది నిబంధనలకు లోబడి తాత్కాలికంగా ఎంపిక చేయబడినారు.

i) ఉద్యోగంలో నియమించబడుటకు అభ్యర్థి విషయం వివరణ జరిపి, అతని ప్రవర్తన మరియు పూర్వచరిత్రను గురించి ప్రభుత్వానికి సంతృప్తి కల్గినచో తప్ప పరీక్ష అయిన పుర్తియైనంత హోదాన వుద్యోగంలో నియమించుటకు హక్కు వుండదు.
ii) ఉద్యోగంలో నియామకంనకు అభ్యర్థి శారీరకంగా తగినవాడైవుండాలి.
iii) అభ్యర్థి అవసరమైన యితర ఒరిజినల్ సర్టిఫికేట్లను దాఖలు పర్చాలి.

రిజిష్టరు నంబర్లు

585	5385	11495	20665
29581	30454	88989	91714
103625	105370	105471	106345
109910	135307	మరియు	145468

[సం] సెక్రటరీ

తెలుగు సమాచారం : Ro. No. 1438/Ad I/C/88

గ్రామపంచాయితి కార్యాలయము

గడ్డిఅన్నారం, రంగారెడ్డి జిల్లా - 660.

నెం. జి. ఏ. జి./91/87-88 తేది : 16.11.1988

టెండరు ప్రకటన

క్రింద సదహరించబడిన ప్రకారము గ్రామ పంచాయితీ, గడ్డి అన్నారమునకు డ్రాఫ్టర్లు, ప్లాన్లు మరియు ఖాళీలకు సర్వే చేయుటకుగాను సంబంధిత కంపెనీ లేక అమోదిత రిజిష్టర్డు ఫారముల నుండి తేది : 29-11-88 సాయంత్రము 3 గం. వరకు సీలు చేసిన టెండర్లు దిగువ సంతకము చేసిన వారికి కాని, వారి అనుమతి పొందిన వారికిగాని దాఖలు చేయుటకు కోరనైనది. టెండరు దాఖలు చేయుగోరువారు దిగువ నిబంధనలు పాటించవలెను.

సప్లై చేయవలసిన పరికర వివరములు

క్రమ సంఖ్య	వివరము	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము
1)	25 హెచ్. పి. శక్తిగల హెచ్. ఎం. టి. కంపనీ రూ. 2,000/- వారిచే తయారు గావించబడిన డ్రాఫ్టరు ఒకటి.	
2)	10¾" × 6" × 20" హెవీ డూటీ దానెల్, బరన్ రూ. 500/- దాడీ, డబుల్ డిస్క్ 80యం.యం. రౌండుఆర్బర్ టూల్ బాక్స్ అన్ని వైపులా ఓపన్ చేయుటకు వీలు గల్గిన బోల్టు గల్గి సరియైన ఎనామిల్ పెయింటు చేయబడి సంబంధిత పైప్లతో రెండు చక్రాల ట్రైలరు ఒకటి.	
3)	5,000 లీటర్ల కపాసిటీ కల్గిన, 10 గేజ్ జి. పి. రూ 1,000/- షీటు, ఎలిప్టికల్ షేపు కల్గిన మరియు డబుల్ డిస్క్. నాలుగు చక్రాల పైలర్డపై దిగువబడి సరియైన పైప్లు (7.5 × 16)తో కల్గిన వాటరు టాంకరు ఒకటి.	

గమనించవలసిన నిబంధనలు :

1) దరావత్తు సొమ్ము గ్రామపంచాయితీ గడ్డి అన్నారం పేరుపై హయత్‌నగర్ ఉపకోశాధికారి కార్యాలయములో జమ చేసిన చలాను లేదా కార్యనిర్వాహణాధికారి గ్రామపంచాయితీ, గడ్డి అన్నారము గారి పేరుపై తీయబడిన బ్యాంక్ డ్రాఫ్టు టెండరులో జాబు జతపర్చవలసి యుండును. దరావత్తు సొమ్ము దాఖలు కాని టెండర్లు అంగీకరించబడవు.
2) టెండరు దాఖలు చేయుగోరువారు అదాయపుపన్ను వివరణ దృవీకరణ పత్రము 1988-89 యొక్క ప్రతి దాఖలు చేయవలసి యుండును. మరియు వృత్తి వ్యాపార లైసెన్స్ ప్రతి కూడా దాఖలు చేయవలసి యుండును.
3) దాఖలు కాబడిన టెండరు తేది : 29.11.88 సాయంత్రం 4 గం. కార్యాలయములో హాజరైన టెండరుదారుల సమక్షమున గాని వారి ఏజంట్ల సమక్షమున గాని తెరువబడును.
4) ఎట్టి కారణం చెప్పకుండానే ఎవరి టెండరునైనా అంగీకరించుటకు గాని, తిరస్కరించుటకుగాని దిగువ సంతకము చేసిన వారు సర్వ హక్కులు కలిగియుండును.
5) ఇతర వివరములకు గ్రామ పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

(సం) ఆర్. మార్కండేయులు
కార్యనిర్వాహణాధికారి,
గ్రామపంచాయితీ, గడ్డి అన్నారము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన

ప్రత్యేక తహసిల్దారు ఎల్.ఎ.ఎస్.సి. కో, లిమిటెడ్ కార్యాలయం, గోదావరి ఖని

1894 భూసేకరణ చట్టం 1లోని సెక్షన్ 4(1) క్రింద ముసాయిదా నోటిఫికేషన్

No. B/2/88
గవర్నమెంటు నెం. 622 తేది : 5-10-88

కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, జన్‌గాం గ్రామంలో యీ క్రింది షెడ్యూలు నందు తెలిపిన భూమి ప్రజాహిత కార్యాలకు అనగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, గోదావరిఖని వారిచే గోదావరి దగ్గర వంతెన మరియు రోడ్డు నిర్మించుటకుగాను అవసరమైవున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 (చట్టం XXXVIII ఆఫ్ 1923) భూసేకరణ చట్టం (సవరణ) ద్వారా సవరించిన విధంగా పుండే 1894 భూసేకరణ (1) చట్టంలోని 4(1) సెక్షన్ క్రింద యిందుకు సంబంధించిన వారందరికి తెలియజేయు నిమిత్తం యిందుమూలంగా ప్రకటించడమైనది. పదకు చట్టంలోని సెక్షన్ 4(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకోవలసిందిగా ప్రత్యేక తహసిల్దారు, భూసేకరణ సింగరేణి, కాలరీస్ కంపెనీ లిమిటెడ్, గోదావరిఖని వారి నిమ్మందిని, మరియు పనివారిని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆదేశిస్తున్నారు.

ఈ పని విషయంలోని అత్యవసరాన్ని దృష్టిలో వుంచుకొని, పదకు చట్టంలోని సెక్షన్ 5-A లోని నిబంధనలు యీ పనికి వర్తించరాదని కూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 17వ సెక్షన్‌లోని 4వ సబ్-సెక్షన్ క్రింద సూచిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : కరీంనగరము మండలం : రామగుండం గ్రామం : జన్‌గాం

భూమి వివరణ మెట్ట/బంజరు ఇనాం లేదా పోరం బోరు సర్వే నంబరు లేదా సైమాష్ నం.	యజమాని పేరు లేదా ఆక్రమణదారు పేరు	సుమారుగా తీసుకోదలచిన విస్తీర్ణం (ప్రస్తుతం వున్న కట్టడాలు చెట్లు వగైరా వివరాలతో)
మెట్ట పట్టా 838/A	పట్టాదారు లేక ఆక్రమణదారు కుర్రాబట్ల నర్సయ్య	5.36
,, ,, 838/C	పట్టాదారు లేక ఆక్రమణదారు తన్నీరాపు తన్నీల బుచ్చమ్మ	4.19
,, ,, 839/A	పట్టాదారు లేక ఆక్రమణదారు నడిపల్లి హనుమంతరావు, పీతాంబరరావు ఎస్. లక్ష్మణరావు	2.05
,, ,, 861	పట్టాదారు లేక ఆక్రమణదారు నడిపల్లి వెంకటేశ్వరరావు, మురళీధర రావు, సుధాకరరావు, శ్రీరామరావు	1.00
,, ,, 862	పట్టాదారు లేక ఆక్రమణదారు ఎస్. హనుమంతరావు, పీతాంబర్‌రావు ఎస్. లక్ష్మణరాణ	1.00
	మొత్తం	14.20

[సం] ఎల్.ఏ. అధికారి & ప్రత్యేక తహసిల్దారు ఎల్.ఏ. యూనిట్, ఎస్.సి. కోలిమి గోదావరిఖని | [సం] జాయింటు కలక్టరు కరీంనగర్ | [సం] ప్రభుత్వ కార్యదర్శి ఏ.పి. హైదరాబాద్

ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, సూర్యలంక

బాపట్ల-522101, గుంటూరు (జిల్లా)

ఈ క్రిందగల సామగ్రిని సరఫరా చేయుటకై అమోదిత సరఫరాదారునిగా నమోదు కాబడుటకై పేరుగల టెండర్లు / సంస్థల నుండి దరఖాస్తులు కమాండింగ్ ఆఫీసర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, సూర్యలంక, బాపట్ల వారిచే కోరబడుచున్నవి.

ఎ) శుభ్రత సామగ్రి సరఫరా : కాటన్ పేస్టు, రంగువస్త్రముక్కలు, స్టాకనెట్, తెల్లని మస్లిన్, స్నానపుసబ్బు వగైరా.

బి) హార్డ్‌వేర్ సామగ్రి సరఫరా: హెస్సియన్‌క్లాత్, స్క్రాకింగుపేపరు, పెయింట్లు మరియు మామూలు పనిముట్లు వగైరా.

సి) సంధారముల సరఫరా

డి) ఉతుకుట మరియు శుభ్రపర్చు పనులు : దుస్తులు మరియు ఉన్ని వస్త్రాలు, దుప్పట్లు వగైరా ఉతుకుట.

ఎఫ్) రోజు వారీ పద్ధతిమీద కార్లు/ట్రక్కులు అద్దెకు యిచ్చుట.

జి) దరఖాస్తుతో కనీసం రెండు బ్యాంకు సర్టు తెలియ జేస్తూ, ఇటీవలి బి.టి.సి.సి. కాపీ ఒకటి జతపర్చి, కమాండింగ్ ఆఫీసర్ వారికి 20-12-88 నాటికి ముందుగా పంపవలెను. ఆ తేదీదాటి అందుకొన్న దరఖాస్తులు 1989-90 ఆర్థిక సంవత్సరంలో నమోదుచేయుటకు పరిశీలింపబడవు.

davp 682 (217) 88

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

వాడి-సికింద్రాబాద్ సెక్షన్‌పై యీ క్రిందగల పనులను చేయుటకై రేటు పద్ధతిమీద సీలువేసిన టెండర్లు యీ క్రింద పంతకందారునిచే 22-12-88 నాడు మ. 1 గంటవరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరణ	సుమారు విలువ	డిపాజిట్‌చేయవలసిన దరావత్తు సొమ్ము
	సికింద్రాబాద్‌పై కి.మీ.86/6-12, 87/1-4, 95/2-13, 100/8-14, 101/5-11, 101/13-102/2, 102/8-14, 105/9-15/2మధ్య తెగిపోయిన కట్ట స్థానంలో (cuttings) లో వక్రా ట్రైయిన్లు నిర్మాణం.	7,41,600/-	18,540/-

టెండర్లు యీ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీత ఫారములందే పుండవలెను. ప్రతి టెండరు ఫారం ఎరేదు క్రింద రూ. 31.95 (ముప్పది ఒక్క రూపాయలు మరియు తొంబై అయిదు పైసలు మాత్రం)ను దక్షిణ మధ్య రైల్వేపైగల ఏదైన స్టేషన్ మాస్టరుకు గాని, లేదా చీఫ్/డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి గాని చెల్లించిన ఒరిజినల్ నగదు రసీదును యీ కార్యాలయంలో అందజేసి, టెండరుఫారములు పొందవచ్చును. ఈకార్యాలయంలో నేరుగా చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు.

2) టెండరు ఫారములు స్వయంగా 19-12-88 నాడు మ. 1 గంట వరకు సరఫరా చేయబడును.

3) దరావత్తు సొమ్మును 22-12-88 నాడు మ. 2 గంటలకు ముందు చెల్లించవలెను. టెండర్ల దరావత్తు సొమ్ము జతపర్చని పక్షంలో పూర్తిగా తిరస్కరించబడును.

4) టెండర్లు 22-12-88 నాడు మ. 3 గంటలకు యీ క్రింది సంతకందారుని కార్యాలయంలో తెరువబడును. ఆ సమయంలో టెండరుదారులెవరైనా హాజరు కాదలచినచో హాజరు కావచ్చును.

డివిజనల్ రైల్వే మేనేజర్
దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్

PUB 528/88-89

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ తహసిల్దార్, ఎల్.ఎ,ఎస్,సి. గోదావరిఖని

డ్రాఫ్ట్ డిక్లరేషన్

No. B/27/88
జి.ఓ.ఆర్.టి. మెమో నం. 16561/Pr. 1-2/88-1 తేది 12.10.88

(భూసేకరణ చట్టము సెక్షన్ 6 క్రింద జారీ చేయబడిన ప్రకటన)

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 24.35 ఎకరాల విస్తీర్ణము గల భూమి ప్రజాహిత కార్యాలకు అనగా కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, జల్లారం గ్రామంలో గోదావరిఖని 8A ఇన్‌క్లయిన్ డీపెనింగ్ నిమిత్తం అవసరమైవున్నందున భూసేకరణ చట్టములోని 3, 7, విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు భూసేకరణ అధికారి మరియు స్పెషల్ తహసిల్దారు (ఎల్.ఏ), ఎస్.సి.కో లిమిటెడ్, గోదావరిఖని వారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వులు జారీచేయవలసిందిగా అదేశించడమైనదనీ ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు అదట్టంలోని 6వ విభాగము క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. భూసేకరణ చట్టంలోని 9(1) నందుగల నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులు ముగిసిన మీదట / వెంటనే పదకు భూమిని స్వాధీన పర్చుకోవలసిందిగాకూడా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 17వ సెక్షను 1వ సెక్షన్ క్రింద ఆదేశించారు. ఆ భూమి ప్లానును భూసేకరణ అధికారి మరియు స్పెషల్ తహసిల్దారు (ఎల్.ఏ), ఎస్. సి. కో. లిమిటెడ్ గోదావరిఖని వారి కార్యాలయములో వుంచడమయింది. దానిని కార్యాలయ పనివేళలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కరీంనగర్ మండలము : రామగుండం గ్రామం : జల్లారం

భూమి వివరణ, మెట్ట/బంజరు ఇనాం లేదా పోరం బోరు సర్వే నంబరు లేదా సైమాష్ నం.	యజమాని పేరు లేదా ఆక్రమణదారు పేరు	సుమారుగా తీసుకోదలచిన విస్తీర్ణం (ప్రస్తుతం వున్న కట్టడాలు, బావులు, చెట్లు వగైరా వివరాలతో)
మాగాణి పట్టా 273	పట్టాదారు లేక అనుభవదారు గొడిసెల ముత్తయ్య	2.28
,, ,, 274	పట్టాదారు లేక అనుభవదారు రామగిరి లచ్చయ్య	2.27
మెట్ట ,, 275	పట్టాదారు లేక అనుభవదారు గొడిసెల ముత్తయ్య	5.07
,, ,, 277	పట్టాదారు లేక అనుభవదారు కర్రు నర్సయ్య	14.13
	మొత్తం	24.35

[సం] ఎల్.ఏ. అధికారి & ప్రత్యేక తహసిల్దారు ఎల్.ఏ. యూనిట్, ఎస్.సి. కోలిమి గోదావరిఖని | [సం] జాయింట్ కలక్టరు కరీంనగర్ | [సం] ప్రభుత్వ కార్యదర్శి ఏ.పి. హైదరాబాద్

టీ దుకాణంలో జనార్దన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 19 : : శ్రీ జనార్దన్‌రెడ్డి రంగారెడ్డిజిల్లా ఎల్.బి నగర్‌లో శ్రీమతి ఇందిరాగాంధి విగ్రహాన్ని ఆవిష్కరించాడు.

ఎల్.బి. నగర్ టౌన్ కాంగ్రెస్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఈ సభకు వేలానికి విచ్చేసిన శ్రీ రెడ్డి రోడ్ ప్రక్కన గల రెండు టీ దుకాణాలలోకి వెళ్ళి దుకాణ యజమానులనుపరామర్శించారు.

దుకాణాల పేర్చబడిన మీద దాంకులు డబ్బాలు ఇచ్చాయా? అని శ్రీ రెడ్డి ప్రశ్నించగా లేదని వాడ సమాధానమిచ్చాడు. వారికి దాంకుల నుండి డబ్బాలు ఇప్పించ వలసిందిగా స్థానిక కాంగ్రెస్ నాయకులకు శ్రీరెడ్డి సూచిస్తూ అవసరమైతే తాను ఆ డబ్బాలకు పూచీ ఉంటానని హామీ ఇచ్చారు.

వేదిక పైకి వెళ్ళిన శ్రీ రెడ్డి ఎదురుగా ఉన్న ఇందిరా టాకీ సర్వీసు కార్యాలయం లోకి వెళ్ళి ఆ యజమానిని ఆ పేరు ఏందు పెట్టారని అడిగాడు. శ్రీ అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను 3,4 సార్లు తీసుకు వెళ్ళి మాపగా శ్రీ అంజయ్య ఇందిర పేరును పెట్టమని సలహా ఇచ్చారని అయజమాని చెప్పాడు. తాను 60 మందికి ఉపాధి కల్పిస్తున్నానని ఆ యజమాని చెప్పాడు.

ఈ సందర్భంగా శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయవలసిందిగా కాంగ్రెస్ వారికి విజ్ఞప్తి చేశారు.

ఒక వర్గంలో కడుపు రగిలి తేనే కాపునాడు వచ్చిందనీ అది రాజకీయం కాదని ఆయన అన్నాడు.

సి.పి.ఎం. ధర్నా

హైదరాబాద్, నవంబర్ 19: ఒక్క బర్జీల పెంపునకు నిరసనగా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి చెందిన 200 మంది ముషీరాబాద్‌లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ధర్నా జరిపారు.

ఈ ధర్నాలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సి.పి.యం. నగరశాఖ కార్యదర్శి శ్రీఎం.రమేష్, సి.ఐ.టి.యు.సి.నగర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. జి. నరసింహారావు, సి.పి.యం.కార్పొరేటర్ శ్రీ ఎం. కృష్ణేందర్, నగర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి పి. భారతీదేవి, కార్యదర్శి పి. అరుణ, విద్యార్థిసమాఖ్య నగరశాఖ అధ్యక్షుడు శ్రీ జి.బుచ్చిరెడ్డి, ప్రజాస్వామ్య యువజన సమాఖ్య నగర కార్యదర్శి శ్రీ కె. పార్థసారథి ప్రభృతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

ఈ బిల్లు నాన్సీకి అంకితం

వాషింగ్టన్, నవంబర్ 19 : మత్తుమందుల రవాణాను అరికట్టడంలో మరిన్ని కఠిన చర్యలను చేపట్టే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు శ్రీ రొనాల్డ్ రీగన్ సంతకం చేశాడు. అమెరికా యువతరంలో మత్తుమందులవాడకాన్ని నిర్మూలించడానికి "జస్ట్ సే నో" ప్రచారోద్యమ సారథియైన తన భార్య శ్రీమతి నాన్సీరీగన్‌కు యీ బిల్లును అంకితం చేస్తూ దానిపై సంతకం చేసిన కలాన్ని ఆయన ఆమెకు బహూకరించాడు.

ఈ కొత్త బిల్లు ప్రకారం మత్తుమందుల రవాణా కార్యకలాపాలకు సంబంధించిన ముఠాల నాయకులు హత్యలు చేయటమేకాక, హత్యలను ప్రోత్సహించినవారికి మరణశిక్ష విధించవచ్చు. అయితే యీ బిల్లు రాజ్యాంగ బద్ధత చర్చనీయం కాగలదని, దానిపై కోర్టులో సవాళ్ళు తలెత్తవచ్చునని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన అధ్యక్షపదవి ముగుస్తున్న రోజుల్లో మాదకద్రవ్యరవాణా నిరోధక అధికారులకు కొత్త "ఇష్టకవచాల"ను అందిస్తున్నానని శ్రీ రీగన్ పేర్కొన్నాడు.

మాదకద్రవ్యాలు వాడేవారికి విధించే జరిమానాను యీ బిల్లులో విపరీతంగా పెంచారు. అయితే మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా సాగే ప్రచార కార్యక్రమానికి 140కోట్ల డాలర్ల అవసరంకాగా కేవలం 50కోట్ల డాలర్లు అనుమతించారు. గతనెల సెనేట్ కాంగ్రెస్ యీ బిల్లును ఆమోదించాయి.

దొందూదొందే: సి.పి.ఐ విమర్శ

సూర్యాపేట, నవంబర్ 19 : మునిసిపల్ చైర్మన్ ఉపఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలవాడు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్నారని సి.పి.ఐ తరపున పోటీ చేస్తున్న శ్రీ బొమ్మరాజు ప్రభాకర్ విమర్శించారు.

ఇక్కడ ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ గత 35 ఏళ్ళుగా కాంగ్రెస్‌పార్టీ రాజ్యకర్తృతేర విధానాలకు పాల్పడిందని, తెలుగుదేశం పార్టీకూడా కేవలం ప్రచారంతో కాలంగడుపుతోందని ఆయన విమర్శించారు. సి.పి.ఐ పార్టీ వాడి స్థానిక గిరినగర్, అంబేద్కర్ నగర్‌లలో ఇళ్ళు నేర్పించి ఇచ్చారని శ్రీ ప్రభాకర్ చెప్పారు. (కం)

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు 4 ఆటలు

వెంకటేశ్ 70ఎంఎం ఎ/సి నారాయణగూడ 11-00 2-00 6-00 9-00
రాజేశ్వర్ ఎ/సి సికింద్రాబాద్
శోభన ఎ/సి బాలానగర్ 11-00 2-00
మేనకథియేటర్ లాల్‌దర్వాజ 6-00 9-00
మీరాడిలక్స్ ఎ/సి హైదరాబాద్ 11-30 2-30 6-30 9-30
శ్రీనివాస ఎ/సి రామచంద్రాపురం 12-00 3-00 7-00 9-45
కోణార్క్ 70mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11-45 2-45 6-45 9-45
రామచంద్రా ఎ/సి మల్కాజిగిరి
సప్తగిరి 70mm ఎ/సి. హైదరాబాద్ ఉదయం 10-30 గం.
21.11.88నుండి తిరుమల 70ఎంఎం ఎ/సి చార్‌మినార్ ఉ॥11-30గం.
కాకతీయ 35mm ఎ/సి వరంగల్
రాధిక ఎ/సి వరంగల్ ఉదయం ఆటలు
కిన్నెరసాని ఎ/సి బుమ్మం
శ్రీదేవి ఎ/సి హన్మకొండ
—శ్రీ సాయిరాంఫిల్మ్స్

నేడే చూడండి! నేడే చూడండి!

గమనిక : ప్రతి రోజూ రాత్రి 9-20 నిముషాలకు వివిధభారతిలో ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమం వినగలరు. శాంతి, రామకృష్ణ 35ఎంఎం, సురేష్ 70ఎంఎం లలో సినిమా స్కోప్‌లో ప్రదర్శించబడును.

నేడు 4 ఆటలు

శాంతి ఎ/సి హైదరాబాద్ 11-00
అంజలి సికింద్రాబాద్ 2-00
మీరా ఎ/సి లక్డీకాపూల్ 6-00 9-00
సురేష్ 70ఎంఎం సీతాఫల్‌మండి 11-45
సత్యం 70ఎంఎం అమీర్‌పేట 2-45 6-45
రాఘవేంద్ర 70ఎంఎం మల్కాజిగిరి 9-45
వెంకటాద్రి 70ఎంఎం (దిల్‌సుఖ్‌నగర్) 1-200 3-00 7-00 10-00
సుభాష్ ఎ/సి ముషీరాబాద్ (రోజూ ఉ. 10-30 గం.లకు)
శ్రీరమణ ఎ/సి అంబర్‌పేట 11-15 2-00 6-00 9-00

సోమవారం 21వ తేదీ నుండి
రామకృష్ణ 35 ఎంఎం రోజూ ఉ. 11.00 గం.లకు
విమల్ 70ఎంఎం

కాకతీయ 70ఎంఎం (వరంగల్)
అలంకార్ (హన్మకొండ)
సత్యం 70ఎంఎం (బుమ్మం)
సర్దార్ బుమ్మం (ఉదయం ఆటలు)
పవన్ 70mm నిజామాబాద్ (ఉ॥ ఆటలు)
రాజరాజేంద్ర (నిజామాబాద్)
వెంకట్రామ కళామందిర్ (వరంగల్)
—నవయుగ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!

విజయవంతమైన కన్నడ చిత్రం

కిక్కిరిసిన మహిళా ప్రేక్షకులతో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ప్రదర్శింపబడుతున్న ఈ ఎటి భాలీకుటుంబ కథా చిత్రం.

ప్రతి రోజూ 3 ఆటలు



దీపక్ మహల్ (హైదరాబాద్) 2-15 6-00 9-00
రోజూ ఉదయం ఆటలు
ప్రశాంత్ (సికింద్రాబాద్) రోజూ 11-15 గం॥లకు

తిరిగి సోమవారం నుండి రోజూ ఉదయం ఆటలు
సుదర్శన్ 70mm (అల్.టి.సి. క్రాస్‌రోడ్స్) రోజూ 11-00 గం.లకు
శీష్‌మహల్ (అమీర్‌పేట) రోజూ 11-45 గం.లకు
వెంకటాద్రి 70mm (దిల్‌సుఖ్‌నగర్) రోజూ 11-45 గం.లకు

నేడు, 4 ఆటలు
వెంకటేశ్వర (పటాన్ చెరువు)
వినోదాడిలక్స్ బుమ్మం
రామయ్య చిత్రమందిర్ వరంగల్
రామా (వరంగల్) ఉ. ఆటలు,
రాజరాజేంద్ర (నిజామాబాద్) ఉ. ఆటలు
సటరాజ్ (కరీంనగర్)
శ్రీనివాస (మిర్యాలగూడ)
సటరాజ్ (మహబూబ్‌నగర్)
— పద్మాలయ స్టూడియోస్ రిలీజ్

రెండవ వారం

జాకీచాన్ నటించి, దర్శకత్వం వహించిన

'ది యంగ్ మాస్టర్'

పరమేశ్వరి 35mm కాచిగూడ
రోజూ 3 ఆటలు
4-00 7-00 10-00
అడ్వాన్సు బుకింగ్ : ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.
— పద్మాలయా స్టూడియోస్ రిలీజ్

KEEP YOUR HOME FREE FROM BAD ODOUR GERMS & INFECTIONS
USE REGULARLY
PETERS PRINCE PHENYLE
IT IS BEST BY TEST
NATH PETERS
HYDERABAD 500 659

జనార్దన్ రెడ్డి విసుర్లు

(1 వ పేజీ తరువాయి)

నెలకొల్పడానికి నగరపాలక సంఘం స్థలం ఇవ్వడానికి అంగీకరించిందనీ, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతివారూ ఒక్కొక్క రూపాయి విరాళం ఇస్తే దాని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

వెంటనే ఫోటోగ్రాఫర్ శ్రీ నాగేందర్‌రావు శ్రీమతిగాంధి విగ్రహ స్థాపనకు 1000 రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించి, అందులో భాగంగా రు. 51లు శ్రీ రెడ్డికి అందజేశారు.

దేశరాజధానిలో కాంగ్రెస్ కార్యకర్తల విరాళాలతో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవనం (నెహ్రూభవన్) నిర్మాణం తలపెట్టారనీ, దానికి రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమకు లోబడిన విరాళాలు యివ్వాలని శ్రీ జనార్దన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యంలో రాచరికపు పోకడలు పనికిరావు

హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతున్న భారీ బుద్ధ విగ్రహాన్ని గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ రెడ్డి రాంవిగ్రహం ఆవిష్కరణకు శ్రీ దలైలామాను ఆహ్వానించటంలోతేలేదనీ, ప్రజాస్వామ్యంలో ఇటువంటి రాచరికపు పోకడలు పనికిరావని అన్నారు. పట్టాలుచేసిన వాటిని అసలు జరపవలసినవారే చట్టాలను ఉల్లంఘిస్తున్నారని శ్రీ రెడ్డి రాష్ట్రప్రభుత్వ అధినేతలనుద్దేశించి విమర్శించారు.

లోకాయుక్తగా శ్రీ అగర్వాల్ నియామకంపై ఇంకరభస జరిగిన తర్వాత శ్రీ అగర్వాల్ లోకాయుక్తగా రానని చెప్పడం మంచిదని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ 8 సూత్రాల కార్యక్రమం ప్రకటించి ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించారని ఆయన చెప్పారు.

బడుగువర్గాల అభ్యున్నతికి శ్రీమతి గాంధీ పెట్టిన 20 సూత్రాల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు సర్టిఫికేట్లు చూపిస్తున్నా వాటి ఫలితాలు పేదలకు అందడం లేదని ఆయన విమర్శించారు.

శ్రీమతి గాంధీ చూపిన బాటలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కనీసం పేద మంచికైనా సహాయం చేయాలని ఆయన కోరారు.

నక్సల్ అభ్యర్థుల పరిస్థితి మాట మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి శ్రీమతి గాంధీ పేదరిక నిర్మూలనకు బడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేసి దేశ సమైక్యతకు ప్రాణాలు అర్పించిన అపరజీని అని కొనియాడారు.

కాంగ్రెస్ కార్యకర్తలను చెడ్డలను శ్రీ జనార్దనరెడ్డి విరుచుకుపడి నిందించగలరన్న ప్రశ్నకు సమాధానం అయన వ్యక్త పరచలేదు.

మొదట్లో శ్రీ దాలయ్య శ్రీమతిగాంధీ దేశానికి చేసిన సేవలను ప్రస్తుతించారు.

థాయిలాండ్‌లో 'హెరాయిన్' హవా

బాంకాక్, నవంబర్ 19 : థాయిలాండ్ ఉత్తర ప్రాంతంలో 'హెరాయిన్' (మాదక ద్రవ్యం) ఉత్పత్తి చేసే చిన్న చిన్న కర్మాగారాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఇంటర్‌పోల్ జనరల్ అసెంబ్లీ ఒక నివేదికలో తెలిపింది.

గత కొన్నేళ్ళుగా థాయిలాండ్ హెరాయిన్ ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో వుంది. కొండ ప్రాంతాలలో వీటి ఉత్పత్తి అధికంగా వుంది. బర్మా, లావోస్ వంటి సరిహద్దు దేశాలకు అక్కడి నుండే వీటి రవాణా అవుతూ వుంది.

అమెరికా మాదక ద్రవ్యాలనిరోధక శాఖ నివేదిక ప్రకారం 'ఓపియమ్' మాదక ద్రవ్యాన్ని బర్మా గత ఏడాది మొత్తం ఎన్నులో పరిమాణం పండించిందని తెలిసింది.

హౌస్ ఫుల్ హౌస్ ఫుల్

కె. ఓంప్రకాష్ అందిస్తున్న మరో బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రం.

"అగ్ని"
(సినిమా స్కోప్)

తా॥ మిథున్ చక్రవర్తి, మంగే పాండే, మందాకిని, అమ్రిష్‌సింగ్, అనుపమ్ ఖేర్ & అల్రాని.

నేడు 4 ఆటలు
రామకృష్ణ 35mm
మహేశ్వరి 70mm
సుదర్శన్ 70mm
మిలన్ 70mm
అనంద్ 70mm
11-30 2-45 6-00 9-00

అమరావతి 70mm తిరుమల 70mm గోకుల్ 70mm
శ్రీదేవి 70mm 12-15 3-30
రామా బహదూర్‌పుర 6-45 9-45

అడ్వాన్సు బుకింగ్ : ఉ. 11 గం. నుండి 1 గం. & సా. 4 గం. నుండి 6 గంటల వరకు
— శ్రీ దామోదర్ పిక్చర్స్ రిలీజ్

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది

సూపర్ డైరెక్టర్ రాజ్‌కుమార్ కోహ్లి, సూపర్ స్టార్ అనిల్‌కపూర్, సన్నీడియోల్ కలిసి నటించి సంచలనం సృష్టించనున్న చిత్రం

తా॥ అనిల్‌కపూర్, సన్నీడియోల్, మీనాక్షీశేషాద్రి, కిమికట్కార్, కాదర్ ఖాన్, శక్తికపూర్, ప్రేమ్‌చోప్రా, అంజాద్ ఖాన్, అశోక్ కుమార్, నిరూపరాయ్.

"ఇంతకామ్"
(సినిమా స్కోప్ A)

దిల్‌షాద్ ఎ/సి
వారమంతా 4 ఆటలు
నేడు 4 ఆటలు
ఆరాధన షమా అజంతా యాదగిరి
11-30 2-45 6-00 9-00

రాజాడిలక్స్ షామ్ విమల్ 70ఎంఎం
సూరజ్ కమల్
2-15 3-30 6-45 9-45

అడ్వాన్సు బుకింగ్ ముమ్మరంగా సాగుతున్నది.
— జగతి పిక్చర్స్ రిలీజ్



Tax Payers Information Series

How to Compute your Income under the Income-tax Act

A Publication aimed to assist taxpayers in computing their Income under the Income-tax Act, 1961.

It would be useful for Salary and fixed income earners and Individuals/HUF earning income from business profession and vocation.

The Directorate of Income-tax (RSP & Public Relations) is distributing limited copies of the publication (English and Hindi) **free.**

To get your **free copy**, send in your request with a self addressed envelope of the size 15 cm x 22 cm affixed with Rs 1-50p stamps to :

P.O. Box 632, New Delhi-110001.

Please indicate :
1) Your complete Name & Address.
2) Are you a taxpayer..... Yes/No.
3) Language in which publication desired English/Hindi

All requests received upto **30 Nov., 88** will be met.

INCOME TAX DEPARTMENT
Director of Income Tax (RSP & Public Relations)
VI Floor, Mayur Bhawan,
New Delhi-110001.

davp 88 436